


PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక
సంపుటి: 5 సంచిక: 42, పేజీలు - 08
బుధవారం, జులై 16, 2025 వెల: 5 రూ/.
హైదరాబాద్ ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక HYDERABAD






## పహల్గాం ఉగ్రదాడికి పాక్ అగ్రనేతల ఆదేశాలు

2లో..



## అమిత్ షాను కలిసిన ఏపీ సీఎం చంద్రబాబు

2లో..



## ప్రపంచ అత్యంత ఖరీదైన నగరంగా సింగపూర్

2లో..



## నిమిషకు తాత్కాలిక ఉరట

2లో..



# ప్రపంచ బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్

**- దేశంలో 33 శాతం వ్యాక్సీన్లు తెలంగాణ నుంచే ఉత్పత్తి**

- జీనోమ్ వ్యాలీలోని పరిశ్రమలు తెలంగాణకు గుర్తింపు తెచ్చాయన్న ముఖ్యమంత్రి
- దేశంలోని వ్యాక్సిన్లలో 33 శాతం జీనోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి చేస్తున్నామని వెల్లడి
- ఇక్కడి వ్యాక్సిన్లను ప్రపంచ దేశాలకు సరఫరా చేశామన్న రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పారిశ్రామిక రంగంలో పెట్టుబడులకు తెలంగాణ ప్రభుత్వం అవసరమైన ప్రోత్సాహకాలను అందిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పారిశ్రామిక రంగం అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు, రాయితీలు, అనుమతులను మంజూరు చేయడం వంటి సానుకూల వాతావరణం కల్పిస్తామని చెప్పారు. శామీర్‌పేట్ జీనోమ్ వ్యాలీలో ఐకార్ బయాలజిక్స్ కొత్త యూనిట్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి, శాసనసభ్యులు పి. సుదర్శన్ రెడ్డి, ఐకార్ మేనేజింగ్ డైరెక్టర్ సూదిని ఆనంద రెడ్డితో పాటు అధికారులు, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక వేత్తలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

### 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదగాలని లక్ష్యం

ఐటీ, ఎలక్ట్రిక్ వెహికిల్స్, ఫార్మా, బయో సైన్సెస్‌లతో పాటు ఇతర రంగాల్లో పెట్టుబడులతో ముందుకొచ్చే పారిశ్రామిక వేత్తలకు అన్ని విధాలుగా ప్రోత్సాహాన్ని అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 'ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పెట్టుబడులకు చైనాకు ప్రత్యామ్నాయంగా పారిశ్రామిక రంగం భారత్ వైపు దృష్టి సారించగా, అందుకు అత్యుత్తమ గమ్యస్థానంగా తెలంగాణ ఉండాలన్న సంకల్పంతో పనిచేస్తున్నాం.'అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. 'తెలంగాణ ప్రపంచ దేశాలతో పోటీ పడాలన్నది మా ఆలోచన. 2047 నాటికి దేశం 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని నిర్దేశించగా, అందులో తెలంగాణ నుంచి 10 శాతం మేరకు కంట్రిబ్యూట్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. నిర్దేశిత గడువు నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదగాలని లక్ష్యంతో పెట్టుకున్నాం.'సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

### 33 శాతం వ్యాక్సీన్లు తెలంగాణ నుంచి ఉత్పత్తి

'బల్క్ డ్రగ్స్, వాక్సిన్ల తయారీలో ప్రపంచంలోనే తెలంగాణకు పేరు ప్రఖ్యాతులు వచ్చాయంటే ఇక్కడి పారిశ్రామిక వేత్తల కృషి ఎంతో ఉంది. కోవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని బయపెడుతున్న సమయంలో జినోమ్ వ్యాలీ నుంచే వ్యాక్సీన్లు తయారు చేసి దాదాపు వంద దేశాలకు సరఫరా చేసిన సందర్భం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం.'అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు దేశంలో 33 శాతం వ్యాక్సీన్లు తెలంగాణ నుంచి ఉత్పత్తి అవుతుండగా 40 శాతం మేరకు బల్క్ డ్రగ్స్ ఉత్పత్తు చేస్తున్నామంటే ఈ రంగాల్లో పెట్టుబడులు పెట్టిన వారు ఎంతో నిబద్ధతతో పనిచేస్తూ దేశానికి



మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చారు అని సీఎం కొనియాడారు.

ఈ మధ్య కాలంలో బయో, ఫార్మసీ రంగంలో కూడా ప్రపంచంలోని అత్యాధునిక విధానాలు అవలంభిస్తున్న పరిశ్రమలను అహ్వానించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.'జినోమ్ వ్యాలీ పెట్టుబడుదారులకు స్వాగతం పలుకుతున్నాం. ప్రభుత్వ పరంగా అన్ని రకాలుగా ప్రోత్సాహకాలను అందిస్తుంది. మీ మద్దతు కావాలి. పెట్టుబడులు పెట్టండి..'అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు గారు ఐకార్ లోగో ఆవిష్కరించగా మంత్రి వివేక్ వెబ్‌సైట్‌ను ప్రారంభించారు.

## ఉగ్రవాదంపై స్ట్రాంగ్ మెసేజ్

**- పాకిస్తాన్ కు చురుకులు**

- గల్వాన్ లోయ ఘర్షణలతో భారత్, చైనా మధ్య పెరిగినదూరం
- ఐదేళ్ల అనంతరం ఆ దేశానికి వెళ్లిన భారత విదేశాంగ మంత్రి
- ఉగ్రవాదం విషక్షంలో పాకిస్థాన్‌కు పరోక్షంగా జైశంకర్ చురకలు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఐదేళ్ల అనంతరం భారత విదేశాంగ శాఖ మంత్రి చైనా పర్యటనకు వెళ్లారు. చైనాలో జరుగుతోన్న షాంఘై సహకార సంస్థ (ఎస్–సీఓ) విదేశాంగ

2లో..

## పీవీ 17 భాషలు నేర్చుకుని గొప్పవాడు కాలేదా.?



- ఢిల్లీలో పర్యటిస్తున్న ఏపీ సీఎం చంద్రబాబు
- పీవీ నరసింహారావు సంస్మరణ కార్యక్రమానికి హాజరు
- పీవీ చారిత్రాత్మక ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చారని కితాబు

**న్యూఢిల్లీ / అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో జరిగిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సంస్మరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. 'ది లైఫ్ అండ్ లెగసీ ఆఫ్ పీవీ నరసింహారావు' అనే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగిస్తూ, దేశానికి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు పీవీ నరసింహారావు చేసిన సేవలను కొనియాడారు. ఆయన దేశానికి అనేక రంగాల్లో

2లో..

## గవర్నర్ వద్దకు బీసీ రిజర్వేషన్ల పెంపు ఆర్డినెన్స్

**- ఆమోదముద్ర వేస్తారా లేదా అన్నదే సస్పెన్స్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయించింది. ఈ మేరకు ఆర్డినెన్స్ ను గవర్నర్ కు పంపించారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ ఆర్డినెన్స్ లో పొందుపరిచారు. 285(ఏ) సెక్షన్ లో సవరణలు చేస్తూ ఈ ఆర్డినెన్స్ రూపొందించారు. గవర్నర్ నుంచి ఆమోదం రాగానే స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను ఖరారుచేసి నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉంది. తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతంకి పెంచేందుకు తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018లో సవరణలు చేసే ఆర్డినెన్స్‌ను జారీ చేయాలని నిర్ణయించుకుంది.

2లో..

## జగన్‌ను కలిసిన కరేడు గ్రామ రైతులు

**భూసేకరణను అడ్డుకోవాలని వినతి**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలంలోని కరేడు గ్రామంలో కొద్దిరోజులుగా ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి.

2లో..

## విద్యార్థుల మరణాలకు సీఎం బాధ్యత వహించాలి

**- రేవంత్ ఒక్క సమీక్ష కూడా నిర్వహించలేదని కేటీఆర్ విమర్శ**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో విద్యార్థుల ఫుడ్ పాయిజనింగ్ ఘటనలకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి విమర్శలు గుప్పించారు. ఈ ఘటనలకు,

2లో..

## సీఎంల భేటీలో తెలంగాణ వాదన గట్టిగా వినిపించాలి

**తెలంగాణకు కేంద్రం అన్యాయం చేయదన్న బండి**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరగనున్న సమావేశంలో తెలంగాణ వాణిని బలంగా వినిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ సూచించారు. కేంద్ర జలశక్తి శాఖ నుంచి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు పిలుపు వచ్చింది. నేడు ఈ సమావేశం జరగనున్న నేపథ్యంలో బండి సంజయ్ స్పందించారు.

2లో..

## మాజీ ఈఎన్సీ మురళీధర్ రావు అరెస్ట్

- ఆదాయానికి మించి ఆస్తులు
- మాజీ ఈఎన్‌సీ మురళీధర్ రావు ఇంటిపై ఏసీబీ సోదాలు
- బంధువుల ఇళ్లలోనూ తనిఖీలు
- తనిఖీల తర్వాత అరెస్టు చేసిన ఏసీబీ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ నీటి పారుదల శాఖ మాజీ ఇంజనీర్–ఇన్–చీఫ్ మురళీధర్ రావును ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. హైదరాబాద్, కరీంనగర్, జహీరాబాద్ మొత్తం 11 చోట్ల

2లో..

## భట్టి విక్రమార్కకు లీగల్ నోటీసులు జారీ

**- నోటీసులు పంపిన బీజేపీ చీఫ్ ఎన్. రాంచందర్‌రావు**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ఎన్. రాంచందర్‌రావు లీగల్ నోటీసులు పంపించారు.

2లో..

## భూమికి చేరుకున్న భారత వ్యోమగామి శుభాంశు శుక్లా

**- క్షణక్షణం ఉత్కంఠగా సాగిన తిరుగు ప్రయాణం**



**న్యూయార్క్ (ప్రశ్న న్యూస్)** భారత వ్యోమగామి శుభాంశు శుక్లా అంతరిక్షంలో 18 రోజుల పాటు జరిపిన ఆక్సియం–4 మిషన్‌ను విజయవంతంగా పూర్తి చేసి భూమికి

2లో..

## పహల్గాం ఉగ్రదాడికి పాక్ అగ్రనేతల ఆదేశాలు

**- ఐఎస్ఐ-లష్కరే తోయిబాలతో కలిసి పన్నాగం**

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఏప్రిల్ 22న జరిగిన దారుణమైన ఉగ్రదాడి గురించి అందరికీ తెలిసిందే. ఈ దుర్ఘటనలో మొత్తంగా 26 మంది అమాయక పౌరులు ప్రాణాలను కోల్పోయారు. అయితే ఈ దాడి పాకిస్థాన్ గూఢచార సంస్థ ఇంటర్-సర్వీసెస్ ఇంటెలిజెన్స్ (ఐఎస్ఐ), ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా (ఎల్ఈటీ) కలిసి పన్నిన కుట్ర అని తాజాగా నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఈ దాడిని పాకిస్థాన్ రాజకీయ, సైనిక ఉన్నతాధికారుల ప్రత్యక్ష ఆదేశాల మేరకు అమలు చేసినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఈ దాడిని 26/11 ముంబై దాడుల మాదిరిగానే ఐఎస్ఐ-ఎల్ఈటీ సంయుక్త పథకంగా వర్ణించారు. సంపూర్ణ గోప్యతను పాటించేందుకు. ఈ కుట్రలో కాశ్మీరీ ఉగ్రవాదులు ఎవరినీ చేర్చుకోలేదని నివేదిక పేర్కొంది. బదులుగా కొంతకాలంగా జమ్మూ కాశ్మీర్‌లో కార్యకలాపాలు సాగిస్తున్న ఎల్ఈటీకి చెందిన విదేశీ (పాకిస్థానీ) ఉగ్రవాదులను మాత్రమే పహల్గామ్‌లోని బైసరన్ లోయలో దారుణమైన లక్ష్య హత్యలు చేసేందుకు ఆదేశించారు. ఎల్ఈటీ కమాండర్ సాజిద్ జుట్‌కు ఐఎస్ఐ ఈ మేరకు ప్రత్యేక ఆదేశాలు ఇచ్చిందని తెలిసింది.అలాగే పహల్గామ్ దాడి బృందానికి సులేమాన్ అనే వ్యక్తి నాయకత్వం వహించాడు. ఇతడు పాకిస్థాన్ ప్రత్యేక దళాల మాజీ కమాండో అయి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. 2022లో నియంత్రణ రేఖ (ఎల్ఓసి) దాటడానికి ముందు పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లోని ఎల్ఈటీ మురిద్కే కేంద్రంలో సులేమాన్ శిక్షణ పొందాడు. అతనితో పాటు మరో ఇద్దరు పాకిస్థానీ ఉగ్రవాదులు కూడా ఈ దాడికి పాల్పడ్డారు. ఏప్రిల్ 15వ తేదీన సులేమాన్, త్రాల్ అటవీ ప్రాంతంలో ఉన్నట్లు శాటిలైట్ ఫోన్ విశ్లేషణ ద్వారా వెల్లడైంది. అంటే దాడికి దాదాపు ఒక వారం ముందు నుంచే అతను బైసరన్ సమీపంలో ఉన్నాడని స్పష్టం అవుతోంది. సులేమాన్ 2023 ఏప్రిల్‌లో పూంచ్ వద్ద జరిగిన ఆర్మీ ట్రక్ దాడిలో కూడా పాల్గొన్నాడు. ఆ దాడిలో మొత్తంగా ఐదుగురు సైనికులు మరణించారు. అయితే పహల్గామ్ దాడికి ముందు రెండేళ్లు అతడు అండర్ గ్రౌండ్?కు వెళ్లిపోయాడు.ఈ దారుణమైన హత్యల్లో పాల్గొన్న మరో ఇద్దరు పాకిస్థానీ ఉగ్రవాదుల గుర్తింపును అధికారులు వెల్లడించలేదు. జమ్మూ కాశ్మీర్ పోలీసులు గతంలో పాకిస్థానీ ఉగ్రవాదులు హాషిమ్ మూసా, అలీ భాయ్‌ల పాత్రను అనుమానించినప్పటికీ.. ప్రస్తుత విచారణ సులేమాన్ పాత్రను మాత్రమే ధృవీకరించింది. దాడికి సహకరించిన స్థానిక కాశ్మీరీ ఉగ్రవాది ఆదిల్ హుస్సేన్ థోకర్ పాత్రకు కూడా ఎలాంటి ఆధారాలు లభించలేదు. ఈ దారుణమైన దాడిలో ఏ స్థానిక ఉగ్రవాది పాల్గొనలేదని చెప్పారు. లేదంటే ఈ ఉగ్రవాద కుట్రకు సంబంధించిన ఖచ్చితమైన వివరాలు వారికి తెలియవని అని ఒక సీనియర్ అధికారి వెల్లడించారు. గత నెలలో ఈ కేసులో అరెస్టయిన పర్వేజ్ అహ్మద్ జోతర్, బషీర్ అహ్మద్ జోతర్‌లకు కూడా పరిమిత పాత్ర మాత్రమే ఉందని వారు పాకిస్థానీ ఉగ్రవాదులకు ఆహారం, ఆశ్రయం, ఇతర లాజిస్టిక్ సహాయాన్ని కొన్ని వేల రూపాయలకు బదులుగా అందించినట్లు భావిస్తున్నారు. బైసరన్‌లో పర్యాటకులను లక్ష్యంగా చేసుకునే ఉగ్రవాదుల ప్రణాళిక గురించి తమకు తెలియదని వారు కూడా ఖండించారు.

## అమిత్ షాను కలిసిన ఏపీ సీఎం చంద్రబాబు

**- ఏపీకి మరింత ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి**

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్రానికి మరింత ఆర్థిక సహాయం అందించాలని చంద్రబాబు కేంద్రాన్ని కోరారు. రాష్ట్రం ఇంకా తీవ్ర ఆర్థిక వనరుల కొరతను ఎదుర్కొంటున్నందున, ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిన పెట్టడానికి కేంద్రం సహాయం అవసరమని ఆయన అమిత్ షాకు వివరించారు. ఈ భేటీ సందర్భంగా, చంద్రబాబు వివిధ ప్రాజెక్టులు మరియు అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సహాయం ఆవశ్యకతను వివరించారు. రాష్ట్ర విభజన కారణంగా ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొన్న ఆర్థిక నష్టాలను పరిగణనలోకి తీసుకోవాలని 16వ ఆర్థిక సంఘాన్ని కూడా ఆయన అభ్యర్థించారు. పోలవరం-బనకచెర్ల లింక్ ప్రాజెక్ట్ గురించి కూడా చర్చ జరిగింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా పోలవరం నుండి 200 టీఎంసీల వరద నీటిని కర్నూలు జిల్లాలోని బనకచెర్ల రెగ్యులేటర్‌కు మళ్లించి కరువు పీడిత రాయలసీమ ప్రాంతానికి ప్రయోజనం చేకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చంద్రబాబు తెలిపారు. గోదావరి నది మిగులు జలాలను ఉపయోగించుకోవడానికి ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న హక్కును చంద్రబాబు నొక్కి చెప్పారు. గోవా గవర్నర్‌గా సీనియర్ టీడీపీ నాయకుడు అశోక్ గజపతి రాజును నియమించినందుకు ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబు నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సరస్వత్‌తో రాయలసీమ ప్రాంతంలో ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ పరిశ్రమల స్థాపనపై చర్చించారు. అలాగే, విశాఖపట్నం మరియు విజయవాడలలో మెట్రో ప్రాజెక్టులపై చర్చించడానికి ఢిల్లీ మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ కుమార్‌తో కూడా సమావేశమయ్యారు.

## నిమిషకు తాత్కాలిక ఉరట

**- మరణశిక్ష వాయిదా వేసిన యెమెన్**

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** నిమిష ప్రియ మరణశిక్షను యెమెన్ అధికారులు వాయిదా వేశారు. తనను వేధిస్తున్న వ్యక్తిని హత్య చేసినందుకు గాను కేరళకు చెందిన ఈ నర్సుకు యెమెన్ అధికారులు ఉరిశిక్ష విధించారు. నేడు ఈ శిక్షను అమలు చేయాల్సి ఉండగా, భారత అధికారులు యెమెన్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో ఆమె మరణశిక్ష అమలును యెమెన్ వాయిదా వేసినట్లు భారత విదేశాంగ వర్గాలు వెల్లడించాయి. నిమిష ప్రియ ఉరిశిక్షను ఆపడానికి భారత ప్రభుత్వం తన పరిధిలో సంప్రదింపులు జరిపింది. ఈ విషయంలో భారత ప్రభుత్వం నిమిష కుటుంబానికి అవసరమైన సహాయాన్ని అందిస్తోంది. మృతుడి కుటుంబంతో నిమిష ప్రియ కుటుంబం చర్చల కోసం మరింత గడువు కావాలని భారత్ బలంగా కోరింది. ఈ నేపథ్యంలో చివరి నిమిషంలో మరణశిక్ష అమలు వాయిదా పడింది. ఈ కేసు మొదలైనప్పటి నుంచి నిమిష ప్రియకు అన్ని విధాలా సాయం చేసేందుకు భారత ప్రభుత్వం ప్రయత్నిస్తూనే ఉందని విదేశాంగ శాఖ వర్గాలు తెలిపాయి. నిమిష కుటుంబం, బాధిత కుటుంబం పరస్పర అంగీకారానికి వచ్చి కేసును పరిష్కరించుకునేలా కొంత సమయం ఇచ్చేందుకు ప్రయత్నాలు చేసినట్లు విదేశాంగ శాఖ తెలిపింది. స్థానిక జైలు అధికారులు, ప్రాసిక్యూటర్ కార్యాలయంతో నిరంతరం సంప్రదింపులు జరిపినట్లు తెలిపింది. ఈ క్రమంలోనే మరణశిక్ష వాయిదా పడినట్లు పేర్కొంది.

## సమయపాలన పాటించని ఉపాధ్యాయులు

అశ్వారావుపేట,: మధిర పట్టణంలోని మహిళ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఎప్పుడు వస్తారో.. ఎప్పుడు వెళ్లిపోతారో తెలియని పరిస్థితి ఏర్పడిందని స్థానికులు తెలిపారు. సమయపాలన పాటించకుండా ఉపాధ్యాయులు విధులకు హాజరవుతున్నారని చెప్పారు. వీరి కారణంగా విద్యార్థుల సంఖ్య తగ్గుతుందని అన్నారు. వెంటనే విద్యాశాఖ అధికారులు స్పందించి సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలన్నారు.

## ఇళ్లు కోల్పోయే బాధితులను న్యాయం చేయాలి

పాలేరు, : ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ నాయుడుపేట ప్రధాన రహదారి విస్తరణకు మంగళవారం అధికారులు మార్కింగ్ నిర్వహించారు. 40 అడుగుల మేర రోడ్డును విస్తరించనున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోయే బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. బాధితులకు మంత్రి పొంగులేటి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## పెరిగిన మిర్చి, పత్తి ధరలు

ఖమ్మం, : ఖమ్మం వ్యవసాయ మార్కెట్ లో మంగళవారం మిర్చి, పత్తి ధరలు ఈ విధంగా ఉన్నాయి. ఏసీ మిర్చి ధర క్వింటా రూ. 14, 000, క్వింటా నాన్ ఏసీ మిర్చి రూ. 9, 000, అటు క్వింటా పత్తి ధర రూ. 7, 850 జెండా పాట పలికినట్లు మార్కెట్ కమిటీ సభ్యులు తెలిపారు. నిన్నటితో పోల్చితే ఏసీ మిర్చి ధర రూ. 150, నాన్ ఏసీ మిర్చి రూ. 200, పత్తి ధర రూ. 25 పెరిగినట్లు వ్యాపారులు పేర్కొన్నారు.

## మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ప్రణయ్

వర్ధన్నపేట,: భారత ప్రధాని మోదీ కొండపర్తి వయా ములకలగూడెం, ఒంటిమామిడిపల్లి గ్రామాల రోడ్డు ప్రధానమంత్రి సడక్ యోజన కింద పూర్తయిన సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గం మంగళవారం కొండపర్తి గ్రామ పంచాయతీ దగ్గర వారి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బీజేపీ జనవోలు మండల అధ్యక్షుడు మాదాసు ప్రణయ్. ఆయన మాట్లాడుతూ రోడ్డు పొడవు 5. 682 కి. మీ. కేంద్ర ప్రభుత్వం నిధుల ద్వారా నిర్మించడం జరిగిందన్నారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యవసాయ
## మార్కెట్ కమిటీ చైర్మన్ల సమావేశం

వరంగల్ వెస్ట్, : మంగళవారం ఎనుమాముల మార్కెట్ వరంగల్ లో ఉమ్మడి వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడి 18 నెలల్లో చేపట్టినటువంటి అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే కార్యాచరణలో భాగంగా రైతాంగానికి, రైతులకు, రైతుకూలీలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేసినటువంటి ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన పెంచే అంశాలతో పాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.

# పీవీ 17 భాషలు నేర్చుకుని గొప్పవాడు కాలేదా.?

సేవలు అందించిన గొప్ప నాయకుడని, ఆయన సేవలు మరువలేనివని ముఖ్యమంత్రి అన్నారు. పీవీ నరసింహారావు ఎన్నో చారిత్రాత్మక ఆర్థిక సంస్కరణలను తీసుకువచ్చారని చంద్రబాబు వెల్లడించారు. ఆర్థిక సంస్కరణలు అంటే ముందుగా గుర్తుకు వచ్చే పేరు పీవీ నరసింహారావుదేనని సీఎం స్పష్టం చేశారు. దేశం ఎదుర్కొంటున్న సామాజిక, రాజకీయ, ఆర్థిక సవాళ్లను అర్థం చేసుకున్న నాయకుల్లో పీవీ ఒకరని పేర్కొన్నారు. 1991లో భారతదేశం తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సమయంలో, సరైన విధానాలు లేక ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నప్పుడు, చారిత్రాత్మక ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని గుర్తు చేసుకున్నారు. పీవీ నరసింహారావు తీసుకున్న చర్యల వల్లే దేశంలో ఐటీ విప్లవం ప్రారంభమైందని ముఖ్యమంత్రి తెలిపారు. ఆయన తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణల ఫలాలను ప్రస్తుతం దేశం అనుభవిస్తోందని అన్నారు. దేశానికి ఆయన చేసిన సేవలను ఎవరూ మర్చిపోలేరని ఉద్ఘాటించారు. పీవీ 17 భాషల్లో అనర్గళంగా మాట్లాడేవారని, తద్వారా ఆయన విజ్ఞానం సంపాదించి గొప్పవాడయ్యారని, కానీ ఇప్పుడు కొందరు హిందీ నేర్చుకోవడం ఎందుకు అని ప్రశ్నిస్తున్నారని చంద్రబాబు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

## ఉగ్రవాదంపై స్ట్రాంగ్ మెసేజ్

మంత్రుల కౌన్సిల్ సమావేశానికి భారత్ నుంచి కేంద్ర మంత్రి ఎస్ జైశంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 22న జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని జైశంకర్ ప్రస్తావించారు. పహల్గామ్ దాడి 'ఉద్దేశపూర్వకంగా జరిపింది' అని అభివర్ణించిన ఆయన ఉగ్రవాదంపై ఎస్‌సిఓ రాజీ లేని వైఖరిని తీసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ముష్కరుల దాడిలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. జమ్మ కశ్మీర్‌లో పర్యటక రంగాన్ని దెబ్బతీయడమే కాకుండా మతాల మధ్య చిచ్చు పెట్టడమే ఈ దాడి లక్ష్యమని పేర్కొన్నారు. "పహల్గామ్ ఉగ్రదాడిని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీవ్రంగా ఖండించింది. ఈ అమానుష చర్య వెనుక ఉన్న కుట్రదారులను పట్టుకుని చట్టం ముందు నిలబెట్టాలని డిమాండ్ చేసింది"అని జయశంకర్ అన్నారు.ఉగ్రవాదం, విభజన వాదం, అతివాదం ఈ మూడు దుష్టశక్తులను ఎదుర్కొనేందుకు షాంఘై సహకార సంస్థ ఏర్పాటైందని గుర్తుచేసిన జైశంకర్.. ఇవి తరచూ కలిసి పనిచేసే శక్తులుగా కనిపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. "ఎస్‌సీఓ ఏర్పాటు మూల లక్ష్యాలు నిబద్ధంగా ఉండాలంటే, ఉగ్రవాదంపై రాజీలేని విధానాన్ని అనుసరించాలి" అని ఆయన పునరుద్ఘాటించారు. పలు సంఘర్షణలు, ఆర్థిక అస్థిరత, తీవ్ర పోటీ, భయానక విధానాలతో ప్రపంచం సాగుతోన్న ఈ తరుణంలో ఎస్‌సిఓ సభ్య దేశాల మధ్యం భరోసా, సహకారం అత్యవసరమని జయశంకర్ హితవు పలికారు. "ఈ అస్థిర పరిస్థితుల్లో ప్రపంచ గమనాన్ని సుస్థిరం చేసే బాధ్యత మన ముందుంది. దీని ద్వారా మాత్రమే మనం సాధారణ ప్రజల సమస్యలను పరిష్కరించగలం" అని జైశంకర్ పేర్కొన్నారు. "ప్రపంచ వ్యవహారాలను ప్రభావితం చేయాలంటే, సభ్య దేశాలన్నీ ఒకే దారిలో నడవాలి. అందర్నీ కలుపుకుంటూ ముందుకు సాగాలి" అని ఆయన స్పష్టం చేశారు. 2020 జూన్ గల్వాన్ లోయ సైనిక ఘర్షణల తర్వాత భారత విదేశాంగ మంత్రి జయశంకర్ మొదటిసారి చైనాలో పర్యటించడం గమనార్హం. ఇటీవల రక్షణ మంత్రుల సదస్సుకు రాజ్‌నాథ్ సింగ్ హాజరైన విషయం తెలిసిందే. ఈ సమావేశంలో పాకిస్థాన్‌కు రాజ్‌నాథ్ వార్నింగ్ ఇచ్చారు. క్వింగ్‌డాంగ్‌లో జరిగిన సమావేశం తర్వాత సంయుక్త ప్రకటనలో పహల్గామ్ ఉగ్రదాడి ప్రస్తావన లేకపోవడం, పాక్‌లోని బలూచిస్థాన్‌ను అందులో చేర్చడంపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. దీనిని భారత్‌పై పరోక్షంగా ఆరోపణలు చేయడంగా భావించి, ఈ ప్రకటనపై సంతకం చేయడానికి రాజ్‌నాథ్ సింగ్ నిరాకరించారు. దీంతో సంయుక్త ప్రకటన రద్దుకావడం గమనార్హం.

## గవర్నర్ వద్దకు బీసీ రిజర్వేషన్ల పెంపు ఆర్డినెన్స్

కానీ ఈ ఆర్డినెన్స్ జారీ చేస్తే కొన్ని చట్టపరమైన సమస్యలు వస్తాయి. సుప్రీం కోర్టు రిజర్వేషన్ల మొత్తం పరిమితిని 50 శాతంగా నిర్దేశించింది. ఆర్డినెన్స్ జారీ చేస్తే తెలంగాణలో 42 శాతం బీసీ, 18 శాతం ఎస్సీ, 10 శాతం ఎస్టీ రిజర్వేషన్లతో మొత్తం 70 శాతానికి చేరుతుంది, ఇది సుప్రీం కోర్టు పరిమితిని మీరుతుంది. ఈ అంశం ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం ఇవ్వడంలో అడ్డంకిగా ఉండవచ్చని న్యాయనిపుణులు చెబుతున్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 213(1)(ఏ) ప్రకారం, రాష్ట్రపతి ముందస్తు ఆమోదం అవసరమయ్యే విషయాలపై గవర్నర్ ఆర్డినెన్స్‌ను జారీ చేయరని అంటున్నారు.తెలంగాణ ప్రభుత్వం కుల గణన ఆధారంగా 42 శాతం రిజర్వేషన్ కల్పించడానికి అవసరమైన డాటాను సమర్పించింది. ఈ డేటాకు ఎలాంటి చట్టపరమైన సాధికారత ఉంటుందన్నదానిపై స్పష్టత లేదు. కులగణన ఆధారంగా బీహార్‌లో 65 శాతం రిజర్వేషన్ పెంచినప్పుడు పాట్నా హైకోర్టు దానిని రాజ్యాంగ విరుద్ధంగా పేర్కొని రద్దు చేసింది. ఇక్కడా అలాంటి పరిస్థితి రావొచ్చని భావిస్తున్నారు. గవర్నర్ ఆర్డినెన్స్ జారీ చేస్తే విషయం కోర్టులుక వెళు ంది. లేకపోతే గవర్నర్ వద్దే ఆగిపోతుంది. ఈ ఆర్డినెన్స్ విషయంలో ఎలా చూసినా వివాదాస్పదమయ్యే అవకాశం ఉంది.బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చి తీరుతామని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో డిక్లరేషన్ ప్రకటించింది. ఆ ప్రకారం కులగణన చేపట్టిన కాంగ్రెస్ పార్టీ వాటి ఆధారంగా ఓ డెడికేటెడ్ కమిషన్ ను ఏర్పాటు చేసింది. ఆ కమిషన్ సిఫారసుల ప్రకారం రిజర్వేషన్లను పెంచాలని బిల్లులను ఆమోదించి.. కేంద్రానికి పంపించారు. ప్రస్తుతం ఆ బిల్లులు కేంద్రం వద్ద ఉన్నాయి. పెండింగ్ లో ఉన్న బిల్లులపై ఆర్డినెన్స్ జారీ చేయడం కూడా చెల్లదన్న వాదనను కొంత మంది నిపుణులు వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గతంలో త్రిపుర గవర్నర్‌గా ఉన్నప్పుడు రాజ్యాంగ సమస్యలపై జాగ్రత్తగా వ్యవహరించిన రికార్డు ఉంది. తెలంగాణలో కూడా, ఆయన రాజ్యాంగ విధులను కఠినంగా పాటించే అవకాశం ఉందని భావిస్తున్నారు. జిష్ణుదేవ్ వర్మ..ఈ ఆర్డినెన్స్ ను న్యాయ, రాజ్యాంగ పరిశీలనకు పంపిస్తే నిర్ణయం తీసుకునేందుకు కొంత ఆలస్యమయ్యే అవకాశం ఉంది.

## జగన్‌ను కలిసిన కరేడు గ్రామ రైతులు

ఇండోసోల్ కంపెనీకి చెందిన సౌర విద్యుత్ ప్రాజెక్టు కోసం ప్రతిపాదిత భూసేకరణను అక్కడి రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తోన్నారు. భూములు ఇవ్వడానికి ససేమిరా అంటోన్నారు. ఫలితంగా అక్కడ ఉద్రిక్తత ఏర్పడింది. ఈ ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయాలను సేకరించడానికి రెవెన్యూ అధికారులు ఇటీవలే నిర్వహించిన గ్రామసభ రసాభాసగా మారిన విషయం తెలిసిందే. సౌర విద్యుత్ ప్రాజెక్టు కోసం సారవంతమైన వ్యవసాయ భూములను సేకరించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.తమ గ్రామం నుండి వెళ్లిపోవాలని రైతులు డిమాండ్ చేశారు. ఆందోళనలకు దిగారు. తమ సాగు భూములను వదులుకునేది లేదని స్పష్టం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇదే టీడీపీ ఇదే ఇండోసోల్ కంపెనీని గట్టిగా వ్యతిరేకించిన విషయాన్ని రైతులు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తీవ్రంగా వ్యతిరేకించిన ఇండోసోల్ కంపెనీకే అధికారంలోకి వచ్చిన తరువాత తెలుగుదేశం పార్టీ ఎలా సమర్థిస్తుందని, జగన్ బినామీగా ఆరోపించిన అదే సంస్థకు ఎలా భూములను కేటాయించడానికి ప్రయత్నిస్తుందని రైతులు ప్రశ్నిస్తోన్నారు. ఉద్రిక్తతలు పెరగడంతో- ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కరేడు గ్రామంలో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. పోలీసులను మోహరింపజేశారు. రైతులను శాంతింపజేయడానికి అధికారులు ప్రయత్నించారు. ఆ తర్వాత పరిస్థితిని క్రమంగా అదుపులోకి తీసుకునివచ్చారు.తాజాగా కరేడు గ్రామానికి చెందిన రైతులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిశారు. ఆయనకు వినతిపత్రాన్ని అందజేశారు. కొద్దిసేపటి కిందటే కరేడు రైతులు తాడేపల్లి వైఎస్ఆర్సీపీ కేంద్ర కార్యాలయంలో జగన్ ను కలిశారు. చంద్రబాబు ప్రభుత్వం బలవంతంగా భూములను లాక్కోవాలని చూస్తోందని ఫిర్యాదు చేశారు. పచ్చని పంటపొలాలను టీడీపీ కూటమి ప్రభుత్వం ఈ రకంగా బలవంతంగా లాక్కుంటే తమ పరిస్థితి ఏమిటని వాళ్లు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం జగన్ వారికి ధైర్యం చెప్పారు. వారి పోరాటానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అవసరమైతే కరేడు గ్రామానికి కూడా వస్తానని అన్నారు.

## విద్యార్థుల మరణాలకు
# సీఎం బాధ్యత వహించాలి

విద్యార్థుల మరణాలకు రేవంత్ పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఏడాది కాలంలో వేలాది మంది విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్ తో అనారోగ్యం పాలయ్యారని, వందకు పైగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ కూడా ఆయన చేతిలోనే ఉన్నప్పటికీ ఇంతవరకు ఒక్క సమీక్ష కూడా నిర్వహించలేదని విమర్శించారు.

కనీసం ఒక తండ్రిగానైనా రేవంత్ స్పందించాలని పిల్లలు కలిగిన ఒక తండ్రిగా కోరుతున్నానని కేటీఆర్ అన్నారు. మీ పిల్లలకు విషం కలిపిన ఆహారాన్ని ప్రభుత్వం పెడితే మీరు ఊరుకుంటారా? అని ప్రశ్నించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి సరైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ తీరును ప్రజలు గమనిస్తున్నారని తగిన సమయంలో తీర్పు ఇస్తారని చెప్పారు.

## భట్టి విక్రమార్కకు లీగల్ నోటీసులు జారీ

రోహిత్ వేముల ఆత్మహత్య కేసును ప్రస్తావిస్తూ తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ రాంచందర్‌రావు ఈ చర్యకు పూనుకున్నారు. ఢిల్లీలో జరిగిన ఒక మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రోహిత్ వేముల ఆత్మహత్యకు కారణమైన వారికి బీజేపీ ప్రమోషన్లు ఇస్తోందని దళితులు, ఆదివాసీల పట్ల బీజేపీకి గౌరవం లేదని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు తమకు పరువు నష్టం కలిగించేవిగా భావించిన రాంచందర్‌రావు, తన న్యాయవాది విజయకాంత్ ద్వారా ఈ నోటీసులు జారీ చేయించారు. రాంచందర్‌రావు పంపిన లీగల్ నోటీసులో భట్టి విక్రమార్క తన వ్యాఖ్యలను బేషరతుగా ఉపసంహరించుకొని మూడు రోజుల్లోగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో రూ. 25 లక్షల పరువు నష్టం దావా వేస్తామని, అంతేకాకుండా క్రిమినల్ కేసులను కూడా ఎదుర్కోవాల్సి వస్తుందని నోటీసులో స్పష్టం చేశారు. రోహిత్ వేముల కేసు దర్యాప్తు ఇప్పటికే ముగిసిందని ఈ ఆత్మహత్యకు ఎవరూ బాధ్యులు కాదని కోర్టులో తేలిన తర్వాత కూడా ఇటువంటి ఆరోపణలు చేయడం సరికాదని రాంచందర్‌రావు విమర్శించారు. దళిత సమాజాన్ని కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ వాడుకోవాలని ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. ఈ లీగల్ నోటీసుతో తెలంగాణ రాజకీయాల్లో రోహిత్ వేముల ఆత్మహత్య కేసు మరోసారి చర్చనీయాంశంగా మారింది. రాబోయే రోజుల్లో ఈ వివాదం ఎలాంటి మలుపు తిరుగుతుందో చూడాలి.

## సీఎంల భేటీలో తెలంగాణ వాదన
# గట్టిగా వినిపించాలి

తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం చేయదని ఆయన అన్నారు. కేంద్రానికి రెండు రాష్ట్రాలు సమానమేనని స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు జరిగే నష్టాన్ని ముఖ్యమంత్రి వివరించాలని సూచించారు. కరీంనగర్‌లో పర్యటించిన బండి సంజయ్ మాట్లాడుతూ, బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసే అన్యాయాన్ని బీసీ సంఘాలు ఎందుకు ప్రశ్నించడం లేదని ఆయన నిలదీశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన సమగ్ర సర్వేలో బీసీలు 51 శాతమని తేలితే, కాంగ్రెస్ సర్వేలో మాత్రం 46 శాతంగా ఉండటం ఏమిటని ప్రశ్నించారు. బీసీలలో ముస్లింలను కలపడం సరికాదని ఆయన అన్నారు. బీసీ ఆర్డినెన్స్‌ను తాము వ్యతిరేకించబోమని, కానీ బీసీల్లో ముస్లింలను కలిపితే మాత్రం అడ్డుకుంటామని తేల్చి చెప్పారు. బీసీ రిజర్వేషన్లలో ముస్లింలను కలుపుతూ అన్యాయం చేస్తోందని, బీసీ నాయకులు ప్రభుత్వాన్ని నిలదీయాలని అన్నారు.

## మాజీ ఈఎన్సీ మురళీధర్ రావు అరెస్ట్

సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో ఆయనకు సంబంధించి పెద్ద ఎత్తున ఆస్తులు కూడబెట్టినట్లుగా గుర్తించారు. కొండాపూర్ బంజారాహిల్స్ యూసుఫ్ గూడా, బేగంపేట్, కోకాపేట్ తో పాటు హైదరాబాదులోనే 4 ప్రైమ్ లొకేషన్ లో ఓపెన్ ప్లాట్స్, కరీంనగర్లో కమర్షియల్ బిల్డింగ్, వరంగల్లో నిర్మాణంలో ఉన్న బిల్డింగ్, హైదరాబాదులో ఒక కమర్షియల్ బిల్డింగ్, కోదాడలో అపార్ట్మెంట్, జహీరాబాద్ లో సోలార్ పవర్ ప్లాంట్, 11 ఎకరాల వ్యవసాయ భూమి,మోకిలాలో 6500 చదరపు గజాల భూమి, 3 కార్లు ఉన్నట్లుగా గుర్తించారు. బ్యాంకు డిపాజిట్, బంగారం అలాగే లాకర్ల గురించి వివరాలు లెక్కించాల్సి ఉన్నట్లుగా తెలుస్తోంది. మురళీధర్ రావు అరెస్టు కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లో అవినీతి ఆరోపణలతో ముడిపడి ఉంది. ఈ ప్రాజెక్ట్‌లో అక్రమాలకు సంబంధించి ఆయన ఆస్తులలో కొంత భాగం, అతని కుమారుడు అభిషేక్ వ్యాపారంలోకి మళ్లించినట్లుగా ఏసీబీ అధికారులు భావిస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో అవినీతి ఆరోపణలపై కమిషన్ విచారణ కొనసాగుతోంది, ఈ కేసు ఈ ప్రాజెక్ట్‌లోని అక్రమాలతో సంబంధం ఉందని చెబుతున్నారు. మురళీధర్ రావు భారత రాష్ట్ర సమితి పాలనలో దాదాపు ఒక దశాబ్దం పాటు ఇంజనీర్-ఇన్-చీఫ్‌గా పనిచేశారు. 2013లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రిటైర్ అయినప్పటికీ, ఆయనకు సుదీర్ఘ కాలం పొడిగింపులు లభించాయి.

2024 ఫిబ్రవరిలో, కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లోని మేడిగడ్డ బ్యారేజ్‌లో స్తంభాలు కుంగిపోవడంపై విజిలెన్స్ శాఖ దర్యాప్తు తర్వాత ఆయనను రాజీనామా చేయమని ఆదేశించారు. ఇదే విధమైన కేసులో, జూన్ 2025లో కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో సంబంధం ఉన్న మరొక ఇంజనీర్ నూనే శ్రీధర్‌ను ఏసీబీ అరెస్టు చేసింది. ఆయన వద్ద సుమారు 60 కోట్ల రూపాయల విలువైన ఆస్తులు గుర్తించారు. ఏసీబీ సోదాల్లో గుర్తించిన ఆస్తులలో హైదరాబాద్ , చుట్టుపక్కల ప్రాంతాల్లో లగ్జరీ విల్లాలు, వివిధ ప్రాంతాల్లో భూములు, నగదు, బంగారు ఆభరణాలు, పెట్టుబడి రికార్డులు ఉన్నాయని నివేదికలు సూచిస్తున్నాయి. ఏసీబీ అధికారులు మరింత లోతుగా మురళీధర్ రావు ఆదాయ మూలాలు, ఆస్తి పత్రాలు, ఇతర ఆర్థిక లావాదేవీలను పరిశీలిస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలపై విచారణకు నియమితులైన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు మాజీ ఇంజనీర్-ఇన్-చీఫ్ (ఈఎన్సీ) సి. మురళీధర్ రావు హాజరయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్లు, నిర్మాణంలో లోపాలు, నిర్వహణ సమస్యలపై అనేక ప్రశ్నలు ఎదుర్కొన్నారు. అయితే ఆయన దేనికీ సూటిగా సమాధానమివ్వలేదని తెలియదు, గుర్తులేదు, మర్చిపోయానని సమాధానం ఇచ్చారన్న ప్రచారం జరుగుతోంది. ఆయన ఆస్తుల వ్యవహారం వెలుగులోకి రావడం, కాళేశ్వరం కమిషన్ రిపోర్టు ప్రభుత్వానికి చేరడానికి ముందు పెను సంచలనం అనుకోవచ్చు.

## భూమికి చేరుకున్న భారత వ్యోమగామి శుభాంశు శుక్లా

తిరిగి వచ్చారు. శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)కు వెళ్లిన తొలి భారతీయ వ్యోమగామిగా చరిత్ర సృష్టించారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా, మరో ముగ్గురు వ్యోమగాములు మంగళవారం మధ్యాహ్నం 3.01 గంటలకు కాలిఫోర్నియా సమీపంలోని సముద్రతీరంలో ల్యాండయ్యారు. సోమవారం వీరు డ్రాగన్ స్పేస్ క్రాఫ్ట్ ద్వారా తిరుగు పయనమయ్యారు. భూమిని చేరుకున్న వీరిని ఏడు రోజుల పాటు క్వారంటైన్‌కు తరలిస్తారు. శుభాంశుతో పాటు ఉన్న వ్యోమగాములంతా అంతరిక్షంలో భారరహిత స్థితిలో గడిపారు. ఈ కారణంగా భూమిపైకి చేరగానే ఇక్కడి వాతావరణానికి వారి శరీరాలు అలవాటు పడేందుకు నాసా ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. అందుకోసమే వారం రోజుల పాటు రిహాబిలిటేషన్ సెంటర్‌లో ఉంచుతారు. ఇస్రోకు చెందిన వైద్యాధికారులు కూడా ఈ వ్యోమగాముల ఆరోగ్యం, ఫిట్‌నెస్‌ను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. 18 రోజుల అంతరిక్ష యాత్రలో శుక్లా టీం అనేక పరిశోధనలు జరిపింది. శుభాంశు , అతని టీమ్ స్పేస్‌లో 60కి పైగా శాస్త్రీయ ప్రయోగాలను నిర్వహించారు. ఇందులో 7 ఇస్రో రూపొందించినవి. క్రోగ్రావిటీలో విత్తనాలు మొలకెత్తడం, అభివృద్ధిని పరిశీలించడం, భవిష్యత్ అంతరిక్ష వ్యవసాయం కోసం జన్యు లక్షణాలు, సూక్ష్మజీవుల పరస్పర చర్యలు, పోషక విలువలను అర్థం చేసుకోవడం. సున్నా గురుత్వాకర్షణలో మైక్రోఆల్గీ సాగు, ఆక్సిజన్, ఆహారం, బయోఫ్యూయల్ ఉత్పత్తికి దాని సామర్థ్యాన్ని పరీక్షించడం. అంతరిక్షంలో గ్లూకోజ్ పర్యవేక్షణ, ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి అంతరిక్ష ప్రయాణాన్ని మరింత సమగ్రంగా చేయడానికి ఎలాంటి పరిస్థితులు ఉంటాయన్నదానిపై పరిశోధనలు చేశారు.

## ప్రపంచ అత్యంత ఖరీదైన
# నగరంగా సింగపూర్

**- వరుసగా మూడోసారి ఈ ఘనత**

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ప్రపంచంలో అత్యంత ఖరీదైన నగరంగా సింగపూర్ నిలిచింది. జూలియస్ బేర్ వార్షిక నివేదిక ప్రకారం, వరుసగా మూడో సంవత్సరం సింగపూర్ ఈ ఘనతను సొంతం చేసుకుంది. కనీసం 1 మిలియన్ డాలర్ల బ్యాంకు బ్యాలెన్స్ కలిగిన వ్యక్తులు కొనుగోలు చేస్తున్న వివిధ రకాల ఉత్పత్తులు, వారు అనుభవిస్తున్న లగ్జరీ ఆధారంగా వారి జీవన వ్యయాన్ని జూలియస్ బేర్ లైఫ్ స్టైల్ ఇండెక్స్ విశ్లేషించి ప్రపంచ ఖరీదైన నగరాల జాబితాను రూపొందించింది.

ఈ ఏడాది ఫిబ్రవరి - మార్చి మధ్య సేకరించిన డేటాను పరిగణనలోకి తీసుకున్నట్లు జూలియస్ బేర్ తెలిపింది. టాప్ 10 నగరాలను పరిశీలిస్తే, మొదటి స్థానంలో సింగపూర్ ఉండగా, ఆ తర్వాత వరుసగా లండన్, హాంగ్‌కాంగ్, షాంఘై, మొనాకో, జ్యూరిచ్, న్యూయార్క్, ప్యారిస్, సావో పాలో, మిలాన్ నగరాలు ఉన్నాయి. గత సంవత్సరం రెండో స్థానంలో ఉన్న హాంగ్‌కాంగ్‌ను లండన్ వెనక్కి నెట్టి రెండో స్థానానికి చేరుకుంది.సింగపూర్ అత్యంత ఖరీదైన నగరంగా నిలవడానికి వివిధ కారణాలు ఉన్నాయని విశ్లేషించింది.

సింగపూర్ ఆర్థిక, రాజకీయ పరిస్థితులు అందరికీ అనుకూలంగా ఉండటంతో పలువురు అంతర్జాతీయ వ్యాపారులు సింగపూర్ కేంద్రంగా తమ వ్యాపారాలను నిర్వహించేందుకు ఆసక్తి చూపుతున్నారు. గతంలో వెనక్కి వెళ్లిన వ్యాపారులను కూడా తిరిగి రప్పించేందుకు సింగపూర్ సంస్కరణలు చేపట్టింది. దీంతో అక్కడి జీవన వ్యయం ఒక్కసారిగా పెరిగింది. సింగపూర్ వాసులు ఎక్కువగా బంగారం కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపిస్తుంటారు. ప్రధానంగా ఈ అంశం సింగపూర్‌ను అత్యంత ఖరీదైన నగరంగా నిలిచేలా చేసింది. సింగపూర్ ప్రజలు ఆహారం, ఆరోగ్య ఉత్పత్తులు, విద్యపై ఎక్కువగా ఖర్చు చేస్తున్నట్లు నివేదిక పేర్కొంది.

# మైనర్ బాలికకు అబార్షన్ మందులు విక్రయం

- మెడికల్ షాప్ ఓనర్ రిమాండ్
- డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మితే కఠిన చర్యలు తప్పవు
- వేములవాడ ఏఎస్పీ: శేషాద్రినిరెడ్డి



వేములవాడ,(ప్రశ్న న్యూస్) డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా అబార్షన్ మందులు విక్రయించిన కేసులో సిరిసిల్లకు చెందిన గీతాంజలి మెడికల్ షాప్ యజమాని నల్లా శంకర్‌ను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మైనర్ బాలికకు గర్భస్రావం జరిగేందుకు అనుమతించటం నేరమని స్పష్టం చేసిన వేములవాడ ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వివరాల్లోకి వెళ్తే%ొ% ఓ మైనర్ బాలికను ప్రేమ పేరుతో మోసం చేసి శారీరకంగా వాడుకున్న యువకుడిని గతంలోనే (మే 30-2025 న) పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. బాలిక గర్భం దాల్చిన నేపథ్యంలో అబార్షన్ కోసం నల్లా శంకర్‌ను ఆశ్రయించారు. అయితే అతడు ఎలాంటి డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా అబార్షన్ మందులు అందించడంతో బాలికకు గర్భస్రావం చోటు చేసుకుంది. దీంతో నల్లా శంకర్‌పై కేసు నమోదు చేసి, జూలై 12న రిమాండ్‌కు తరలించినట్లు ఏఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఏఎస్పీ హెచ్చరిస్తూ, "డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడే ప్రయత్నాలను ఉపేక్షించబోమని, మెడికల్ షాప్ యజమానులు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి," అని వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి హెచ్చరిస్తూ ఆమె విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రమాద బాధితులను పరామర్శించిన జగదీశ్వర్ గౌడ్



కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్) నిర్మాణం లో ఉన్న బట్టల దుకాణం లో లిఫ్ట్ కేబుల్ తెగిపోయి ప్రమాదానికి గురై ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న బాధితులను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పట్వారి శశిధర్ తో కలిసి పరామర్శించారు. సోమవారం ఆర్ సీ పురం మండలం బీరంగూడ కమన్ వద్ద నూతనంగా ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న బట్టల షోరూమ్‌లో పని చేయడానికి వెళ్లిన కార్మికులు లిఫ్ట్ లో సామర్థ్యానికి మించి జనంతో నిండటంతో కేబుల్ వైర్ తెగిపోయి లిఫ్ట్ మూడవ అంతస్తు నుండి గ్రౌండ్ ఫ్లోర్ లో కూలడం తో 14 మంది మహిళలు గాయపడగా, వారిలో 10 మంది తీవ్రంగా గాయపడ్డారు అది తెలుసుకున్న అయన వెంటనే ఆసుపత్రి సిబ్బంది తో ముచటించారు,బాధితుల కు తీవ్ర గాయాలయ్యాయి, మహిళలకు ఎముకలు విరిగిపోయాయి. వారిని వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని ఆసుపత్రి వారు తెలియజేశారు. ఇంతలో, దుకాణ యజమాని పని ప్రదేశంలో నిర్లక్ష్యంగా వ్యవహరించాడని బాధితుల బంధువులు ఆరోపించారు.వారికి వెంటనే న్యాయం చేయాలని కోరారు. ప్రమాదం గురైన వారు ఆల్విన్ కాలనీ 124 డివిజన్ ఎన్టీఆర్ నగర్ చెందిన వారిగా గుర్తించారు. భాధితులకి తాను అండగా ఉంటాను అంటూ భరోసా ఇచ్చారు. హాస్పిటల్ సిబందితో తో మాట్లాడి ప్రమాదం జరిగిన వారికీ ఏలాంటి ఇబంది కలగవద్దు అని, వారికి త్వరగా నయం కావాలని కోరారు. వైద్యానికి సంబంధించి ఎంత ఖర్చు ఐనా సరే మెరుగైనా వైద్యం అందుంచాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లపుడు ప్రజల అండగా వెంట ఉంటుందని తెలియజేశారు.

# భక్తిశ్రద్ధలతో అషాఢ మాస ప్రత్యేక పూజలు...!

- శ్రీ రాజరాజేశ్వర వ్యాపారుల సంఘం ఆనవాయితీగా జోడు కోడెలు,బోనం సమర్పణ
- శ్రీ రాజరాజేశ్వర వ్యాపారుల సంఘం అధ్యక్షులు : పిన్నింటి హన్మాండ్లు



వేములవాడ,(ప్రశ్న న్యూస్) అషాఢ మాసంలో భాగంగా వేములవాడ శ్రీ బద్ది పోచమ్మ వీధిలో శ్రీ రాజరాజేశ్వర వ్యాపారుల సంఘం అధ్యక్షులు పిన్నింటి హన్మాండ్లు ఆధ్వర్యంలో మంగళవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామివారికి జోడు కోడెలు కట్టి ప్రత్యేక పూజలు చేయగా,శ్రీ బద్ది పోచమ్మ తల్లికి గొర్రె పిల్లలతో, డప్పు చప్పుల మధ్య బోనాలను ఘనంగా సమర్పించారు. ఈ సందర్భంగా వ్యాపారుల సంఘం అధ్యక్షులు హన్మాండ్లు మాట్లాడుతూ గత 12 ఏళ్లుగా ఈ పూజను అనవాయితీగా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తూ వస్తోందని,మా వ్యాపారాలు సమృద్ధిగా సాగాలని,వ్యాపారుల కుటుంబాల్లో శాంతి సౌభాగ్యాలు నిండాలని,సంవృద్ధిగా వర్షాలు కురవాలని కోరుకుంటూ అమ్మవారి, స్వామివారిని వేడుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, యెల్ల పోశెట్టి,దేవయ్య,కూస హరీష్, నక్క వేణు,మంత్రి రమేష్,ఎడ్ల శ్రీనివాస్,వంగల శ్రీధర్,జవాడ శ్రీనివాస్,మిర్యాల వేణు, దుస్స శ్రీనివాస్, తదితర వ్యాపారులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని ఉపాధ్యాయులు

అశ్వారావుపేట,: మధిర పట్టణంలోని మహిళ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఎప్పుడు వస్తారో.. ఎప్పుడు వెళ్లిపోతారో తెలియని పరిస్థితి ఏర్పడిందని స్థానికులు తెలిపారు. సమయపాలన పాటించకుండా ఉపాధ్యాయులు విధులకు హాజరవుతున్నారని చెప్పారు. వీరి కారణంగా విద్యార్థినీల సంఖ్య తగ్గుతుందని అన్నారు. వెంటనే విద్యాశాఖ అధికారులు స్పందించి సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలన్నారు.

## ఇళ్లు కోల్పోయే బాధితులను న్యాయం చేయాలి

పాలేరు, : ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ నాయుడుపేట ప్రధాన రహదారి విస్తరణకు మంగళవారం అధికారులు మార్కింగ్ నిర్వహించారు. 40 అడుగుల మేర రోడ్డును విస్తరించనున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోయే బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. బాధితులకు మంత్రి పొంగులేటి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## పెరిగిన మిర్చి, పత్తి ధరలు

ఖమ్మం, : ఖమ్మం వ్యవసాయ మార్కెట్ లో మంగళవారం మిర్చి, పత్తి ధరలు ఈ విధంగా ఉన్నాయి. ఏసీ మిర్చి ధర క్వింటా రూ. 14, 000, క్వింటా నాన్ ఏసీ మిర్చి రూ. 9, 000, అటు క్వింటా పత్తి ధర రూ. 7, 850 జెండా పాట పలికినట్లు మార్కెట్ కమిటీ సభ్యులు తెలిపారు. నిన్నటితో పోల్చితే ఏసీ మిర్చి ధర రూ. 150, నాన్ ఏసీ మిర్చి రూ. 200, పత్తి ధర రూ. 25 పెరిగినట్లు వ్యాపారులు పేర్కొన్నారు.

## మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ప్రణయ్



వర్ధన్నపేట,: భారత ప్రధాని మోదీ కొండపర్తి వయా ములకలగూడెం, ఒంటిమామిడిపల్లి గ్రామాల రోడ్డు ప్రధానమంత్రి సడక్ యోజన కింద పూర్తయిన సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గం మంగళవారం కొండపర్తి గ్రామ పంచాయితీ దగ్గర వారి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బీజేపీ ఐనవోలు మండల అధ్యక్షులు మాదాసు ప్రణయ్. ఆయన మాట్లాడుతూ రోడ్డు పొడవు 5. 682 కి. మీ. కేంద్ర ప్రభుత్వం నిధుల ద్వారా నిర్మించడం జరిగిందన్నారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ల సమావేశం

వరంగల్ వెస్ట్, : మంగళవారం ఎనుమాముల మార్కెట్ వరంగల్ లో ఉమ్మడి వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడి 18 నెలల్లో చేసినటువంటి అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళే కార్యాచరణలో భాగంగా రైతాంగానికి, రైతులకు, రైతుకులీలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేసినటువంటి ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన పెంచే అంశాలతో పాటు తదితర అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.

## వర్షాలు కురవలని రామాలయంలో ప్రత్యేక పూజలు

భూపాలపల్లి, : జయశంకర్ జిల్లా భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్ కాలనీ శ్రీ సీతారామాంజనేయ స్వామివారి దేవస్థానం రామాలయంలో బిజెపి నాయకులు సామల మధుసూదన్ రెడ్డి, తుమ్మెటి రామ్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసారి వర్షాలు లేక పత్తి, మిర్చి రైతులు ఇబ్బందుల్లో పడిన విషయం అన్నారు. ఎండిపోయే విత్తనాలు, మొలకలు కోసం ఇప్పుడు వర్షాలు కురిసే సమయం కాబట్టి ముక్కోటి దేవుళ్లను కోరారు, దేశమంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## ఎనుమాముల మార్కెట్లో పత్తికి రికార్డు

జనగామ, : వరంగల్ జిల్లాలోని ఎనుమాముల వ్యవసాయ మార్కెట్లో మంగళవారం పత్తికి గతంలో ఎప్పుడూ లేని రికార్డు ధర నమోదైంది. గత 6 నెలల కాలంలో చూడని విధంగా, పత్తికి క్వింటాల్కు రూ. 7, 700 ధర పలికింది. ఈ ధర రూ. 7, 505గా ఉండగా, ఒక్క రోజులోనే రూ. 195 పెరగడం రైతులను ఆనందానికి గురి చేసింది. పత్తికి అంతర్జాతీయంగా పెరుగుతున్న డిమాండ్ కారణంగా మార్కెట్ ధరల్లో ఈ విధమైన హెచ్చుతగ్గులు సంభవిస్తున్నాయని అధికారులు తెలిపారు.

## ప్రపంచ యూత్ స్కిల్స్ డే పై అవగాహన

పాలకుర్తి,: కొత్తగూడ మండలంలోని శనివారం పొగుళ్ళపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో సైకాలజిస్ట్ స్టూడెంట్ కౌన్సిలర్ మహేష్ విద్యార్థులకు యూత్ స్కిల్స్ డే గురించి వివరించారు. జూలై 15న ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవం జరుపుకుంటామన్నారు. సాంకేతిక, వృత్తి, లీడర్షిప్, టైమ్ మేనేజ్‌మెంట్ వంటి నైపుణ్యాలు అలవాటు చేసుకుని యువత భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు పొందగలదని తెలిపారు.

## ప్రతి ఉద్యోగి విరమణ సహజం



సంగారెడ్డి,: ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమని ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. ఉద్యోగ విరమణ చేసిన ఎస్ఐలు మల్లయ్య, షేక్ షాబుద్దీన్ లను ఎస్పీ కార్యాలయంలో మంగళవారం సన్మానించారు. ఎస్పీ మాట్లాడుతూ వీరిద్దరూ పోలీస్ శాఖలో విశేష సేవలు అందించినట్టు చెప్పారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ సంజీవరావు, ఎవో కళ్యాణి పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయం ముందు సీఐటీయు ధర్నా

ఆందోల్,: సిగాచీ పరిశ్రమ ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాతీయ మాట్లాడుతూ. సిగాచీ యజమాన్యాన్ని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. జిల్లా కార్యదర్శి సాయిలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

నారాయణఖేడ్,: మొగుడంపల్లి మండలంలోని విట్టు నాయక్ తండా నుండి బీఆర్ఎస్ కు చెందిన 10 మంది నాయకులు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల అధ్యక్షుడు మహమ్మద్ మాక్సుధ్ వీరికి కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ పార్టీ గెలుపు కోసం అందరం కలిసికట్టుగా పని చేయాలని, అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

జహీరాబాద్,: మొగుడంపల్లి మండలంలోని విట్టు నాయక్ తాండ నుండి బీఆర్ఎస్‌కు చెందిన 10 మంది నాయకులు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల అధ్యక్షుడు మహమ్మద్ మాక్సుధ్ వీరికి కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దామోదర్ మాట్లాడుతూ, పార్టీ గెలుపుకోసం అందరం కలిసికట్టుగా పని చేయాలని, అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

మహబూబ్‌నగర్,: రాత్రి ఇల్లందు చెరువు కట్ట వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. మహబూబ్ నగర్ జిల్లా గార్లకు చెందిన ముగ్గురు యువకులు ఒకే బైక్‌పై వేగంగా ప్రయాణిస్తూ విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్నారు. ఈ ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పరిస్థితి విషమంగా ఉండటంతో స్థానికులు వారిని ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.

## గద్వాల జిల్లాలో రోడ్డు ప్రమాదం

గద్వాల,: గద్వాల పట్టణంలో మంగళవారం అర్ధరాత్రి ఓ కారు అదుపు తప్పి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఢీకొన్న ఘటన చోటుచేసుకుంది. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు ముగించుకున్న ప్రభుత్వ డాక్టర్ ఉదయ్ ఇంటికి వెళ్తుండగా, దాన ఫ్యాక్టరీ సమీపంలో ఈ ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి హాని జరగలేదని స్థానికులు తెలిపారు.

## రాబోయే ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేస్తా: రామచందర్ రావు

కోదాడ,: కోదాడ ప్రాంత ప్రజల అభిమానానికి తాను ధన్యువుడని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావు అన్నారు. ఆయన రాష్ట్ర అధ్యక్ష పదవి చేపట్టి తొలిసారిగా కోదాడ వచ్చిన సందర్భంగా పార్టీ నాయకులు అభిమానులు ఏర్పాటు చేసిన పౌర సన్మానంలో మాట్లాడారు. రాష్ట్రంలో బీజేపీని బలోపేతం చేసి రాబోయే ఎన్నికల్లో భాజపా జెండా ఎగుర వేస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు కనగాల వెంకట్ రామయ్య, సులోచన, శ్రీనివాస్, కృష్ణయ్య. నారాయణ ఉన్నారు.

## సుపారీ కిల్లర్లతో భర్తను హత్య చేయించిన భార్య

యాదాద్రి, : యాదాద్రి జిల్లాలో ఓ భార్య తన ప్రియుడితో కలిసి భర్తను హత్య చేయించింది. స్వామి అనే వ్యక్తి ప్రమాదంలో మృతి చెందాడు. పోలీసులు మృతుడి భార్యను అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. ప్రియుడితో ప్లాన్ చేసి సుపారీ కిల్లర్లతో భర్తను హత్య చేయించినట్లు ఒప్పుకుంది. సుపారీ కిల్లర్లతో కారుతో ఢీకొట్టించింది. అయిన ప్రాణాలతో ఉండటంతో మళ్లీ దాడి చేసినట్లు గుర్తించారు. వివాహేతర సంబంధం కారణంగా భర్తను హత్య చేయించింది.

## నల్గొండ జిల్లా అభివృద్ధిపై మంత్రి కోమటి రెడ్డి సమీక్ష

నల్లగొండ,: నల్గొండ జిల్లా అభివృద్ధిపై మంగళవారం మంత్రి కోమటి రెడ్డి సమీక్ష నిర్వహించారు. జిల్లాకు మహాత్మా గాంధీ యూనివర్సిటీ, కాలేజీ, స్కూల్ ఎడ్యుకేషన్‌పై సుదీర్ఘంగా చర్చించారు. నల్గొండలో ఫార్మా కాలేజీ, లా కాలేజీ ఏర్పాటు చేయాలనేది తన చిరకాల కోరిక అని తెలిపారు. ఈ మీటింగ్‌కి విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణా, ఉన్నత విద్యా కమిషనర్ దేవసేన, వీసీ అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ రవి హాజరయ్యారు.

## కాంగ్రెస్ నేతలే తెలంగాణ ద్రోహులు

సూర్యాపేట, : సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఫైర్ అయ్యారు. తిరుమలగిరి సభలో ప్రజల నుంచి స్పందన లేకపోవడంతోనే సీఎం బూతులు మాట్లాడారని ఆయన మండిపడ్డారు. సీఎంకు జ్ఞానం, సంస్కారం లేదని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో 6.42 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని.. దీనిపై ప్రభుత్వంతో చర్చకు సిద్ధం అని పేర్కొన్నారు. ఇది నిజం కాకపోతే చెంపదెబ్బకు సిద్ధం అని సవాల్ చేశారు. కాంగ్రెస్ నేతలే తెలంగాణ ద్రోహులు అని ఆరోపించారు.

## వన మహోత్సవంలో కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పోచారం



బాన్సువాడ : వన మహోత్సవం సందర్భంగా అటవీశాఖ ఆధ్వర్యంలో మంగళవారం యస్ఆర్ యన్ కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటటం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.
ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాల రాజు, సబ్ కలెక్టర్ కిరణ్మయి, సబ్ డిఎఫ్ వో సునీత, నాయకులు అంజిరెడ్డి, కృష్ణారెడ్డి, ఎజాస్, యండి. దావూద్, నార్ల ఉదయ్, ప్రిన్సిపల్ గంగాధర్ తదితరులు కూడా భాగస్వామ్యం అయ్యారు.

# "చెల్లెమ్మకు స్పీచ్ థెరపీ" పరికరాలు: ముకుల్





కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) ప్రతి మనిషిలో మానవత్వం కల్గి ఉండడం సహజం.కానీ అందరూ మానవ మూర్తులు కారు.నూటికో కోటికో ఒకరు మహర్షులు అవుతారు. ప్రస్తుతం కలియుగంలో మానవులు మంచిని మరిచి, సేవను వదిలి,దోపిడికి పాల్పడుతూ అంతస్తుల మీద అంతస్థులు నిర్మిస్తున్నారు. డబ్బేకే ప్రాధాన్యత ఇస్తూ, వావివరుసలు మరిచి రక్షసుల్లా మారుతున్నారు. క్షనికావేశంలో రక్త బంధాన్ని కూడా వదులు కుంటున్న కసాయి పిల్లలు.అందుకే కాబోలు అనాథ ఆశ్రమాలు సమాజంలో పుట్టగొడుగుల్లా దర్శనమిస్తున్నాయి.ఇదిలా ఉంటే సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ స్థాపించిన శ్రీ గణేష్ ఫౌండేషన్ సంస్థ అందరికి తెలిసిందే! ఎమ్మెల్యే రాజకియంలో బిజీ బిజీగా ఉండడంతో ఈ మధ్యనే ఎమ్మెల్యే శ్రీ గణేష్, శ్రీ గణేష్ ఫౌండేషన్ బాధ్యతలు తన తనయుడు ముకుల్ పుట్టినరోజున అప్పజెప్పారు. "ఇత్తు ఒకటైతే చెట్టు మరొకటి అవుతుందా"చందనం.తండ్రి బాధ్యతలు చేపట్టిన పది రోజులు గడవక ముందే తానేంటో నిన్న మంగళవారం శ్రీగణేష్ ఫౌండేషన్ ద్వారా సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న వార్డు 5 వాసవీ నగర్,కాకా గూడలోని పామెన్ కాప్ మెంటల్లీ ఛాలెంజ్డ్ (మంద బుద్ధి) పిల్లలకు స్పీచ్ థెరపీకి సంబంధించిన మెటీరియల్ ను శ్రీగణేష్ ఫౌండేషన్ నిర్వాహకులు ముకుల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అందజేశారు.స్పీచ్ థెరపీ పరికరాలు రంగు రంగులతో ఉండడంతో కొత్తగా సరికొత్తగా వారికి కనిపించడంతో వారిలో ఆనందం ఆరు రెట్లు స్వామినో పెరిగి ఉత్సాహంగా గడిపారు.అలాగే పిల్లలతో కలిసి శ్రీ గణేష్ ఫౌండేషన్ నిర్వాహకులు ముకుల్ సహపంక్తి భోజనం చేశారు. ముకుల్ మాట్లాడుతూ శ్రీగణేష్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని,నేను ఓ విద్యార్థిని ఇంటి నుంచి కళాశాల మధ్యలో ఎన్నో సంఘటనలు కళ్ల ముందు కనుపిస్తున్న ప్రతి సారి మనస్సు బరువెక్కుతుందని, సమాజంలో ఇలాంటి పిల్లలను చూసినప్పుడు వారికి ఏమైనా సహాయం చేయగలనేమో అని ఆలోచించి శ్రీ గణేష్ ఫౌండేషన్ ద్వారా వారికి స్పీచ్ థెరపీకి సంబంధించిన మెటీరియల్ ను అందజేశామని భవిష్యత్తులో వారికి ఎటువంటి అవసరం వచ్చినా నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని ముకుల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ సభ్యులు శరత్,జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికైన బిజెపి చర్లపల్లి డివిజన్ కమిటీ



కాప్రా (ప్రశ్న న్యూస్) బిజెపి చర్లపల్లి అధ్యక్షులు చెల్లా ప్రభాకర్ ఆధ్వర్యంలో శుభోదయం కాలనీలో కాటమయ్య భవన్లో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ చర్లపల్లి డివిజన్ కమిటీని ప్రకటించడం జరిగింది. ఉపాధ్యక్షులుగా ఎం జనార్దన్ ఎం లక్ష్మీనారాయణ ఎస్ అశోక్ డి రామకృష్ణ గౌడ్ ఎస్ శంకర్ ప్రధాన కార్యదర్శిగా బి పవన్ కుమార్ కోశాధికారిగా కే బ్రహ్మచారి కార్యదర్శులుగా టీ సంపత్ బాలకృష్ణారెడ్డి , పిట్ల కిషన్,అధికార ప్రతినిధులుగా %ా%. గణేష్ గౌడ్ ఆర్ వెంకటేశ్వర్లు ను నియమించి నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డి నాదం, ఎం లక్ష్మణ్ గౌడ్, కంటెస్టెడ్ కార్పొరేటర్, కే సురేందర్ గౌడ్, కొమ్ము నర్సింగరావు, ఆనంద్ గౌడ్ ,ఆర్ వెంకటేశ్వర్లు గణేష్ ముదిరాజ్ హరి నాయక్,విద్యాసాగర్, సహదేవ్గౌడ్ రమేష్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# ఓయూ పీహెచ్డీ అడ్మిషన్ ప్రక్రియలో అన్యాయం

- బిసి రిజర్వేషన్ సీట్ల కేటాయింపులలో బీసీ విద్యార్థులకు జరిగిన అన్యాయాన్ని
- బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ కు ఆధారాలతో సహా వివరించిన - బొల్లెపల్లి స్వామి గౌడ్.



**ఓయూ (ప్రశ్న న్యూస్)** ఉస్మానియా యూనివర్సిటీలో 2025 సంవత్సరం పి. హెచ్.డి అడ్మిషన్ ప్రక్రియలో బిసి రిజర్వేషన్ సీట్ల కేటాయింపు ప్రక్రియలో బీసీ విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ ను కలిసి వివరించినట్లు బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లేపల్లి స్వామి గౌడ్ విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా బొల్లెపల్లి స్వామి గౌడ్ మాట్లాడుతూ సీట్ల కేటాయింపులో బీసీ రిజర్వేషన్లు ఉల్లంఘన జరిగిందని, దీనితో పాటు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల బీసీ విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని.అన్ని అర్హతలు ఉన్న బిసి విద్యార్థులకు బీసీ రిజర్వేషన్లు అమలు చేయకపోవడంతో అడ్మిషన్లకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిని సవరించి బీసీ విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్ సానుకూలంగా స్పందించి బీసీ విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా ఓయు అధికారులు పిలిపించి మాట్లాడుతున్నానని బీసీ విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌశిక్, రమేష్ మరియు శివ తదితరులు

# భర్తలను చంపుతున్న భార్యలు



- శత్రువులవుతున్న భార్యాభర్తలు
- మధ్యలో మూడో వ్యక్తి చొరబాటు
- ప్రియుడితో సుఖ జీవితం కోసం
- మంటగలుస్తున్న సంసారాలు
- ప్రేమ, పగ, వంచన.. ప్రతీకారం
- శ్మశానానికి ఒకరు, జైలుకు మరొకరు
- అనాథలవుతున్న కన్న పిల్లలు
- గుబులు రేపుతున్న కొత్త ట్రెండ్
- అరవై ఏళ్ల కిందటి ప్రేమ కథల్లో ప్రేమికులు త్యాగ శీలురు..

అప్పట్లో పరువు, ప్రతిష్టల పరదాల్లో దేవదాసు, పార్వతి ప్రేమానుబంధం.. పెద్దరికాలు బందీలైన ముప్పై ఏళ్ల తర్వాత ప్రేమ ఖైదీల విముక్తి ఇతివృత్తాలు తెరమీదకు వచ్చాయి. ప్రతీ ప్రేమ కథలోనూ ప్రేమికుడే త్యాగమూర్తి అయ్యాడు. కానీ నేటితరం లవ్ స్టోరీస్ మాత్రం దారుణంగా మారిపోయాయి. ఇక్కడ ప్రియురాలు త్యాగశీలిగా మారి క్రిమినల్ యాక్టివిటీస్లో చిక్కుకుంటోంది. ప్రియుడి కోసం అమ్మానాన్నలను చంపే నీఛ స్థితికి నేటితరం యువతులు దిగజారిపోయారు. అంతేకాకుండా తనను ప్రేమించలేదని ఏకంగా యువకులను చంపేస్తున్న ఘటనలు, పరాయి వ్యామోహంలో పడి కుటుంబ పెద్ద అయిన కట్టుకున్న భర్తను అత్యంత పాషకంగా హత్య చేస్తున్న సంఘటనలు సంతరించుకుంటున్నాయి. ఈ నయా ఘోర నేరాల్లో అతివలే సూత్రధారులు కావటంతో సభ్య సమాజాన్ని కొత్త ఆందోళన వెంటాడుతోంది. కడుపులో ఆడబిడ్డ ఉందని తెలిస్తే గర్భంలోనే చంపేసే కిరాకతకుల్ని నేటి సమాజం ఈసడించుకుంది.
కంటే ఆడపిల్లనే కనాలని, అవసాన దశలో తమ ఆలనపాలన చూసేది.. కన్నీటి వీడ్కోలు పలికేది వారేననే ధోరణికి చాలామంది వచ్చేశారు. ఆడపిల్లలను అల్లారు ముద్దుగా పెంచితే.. కన్నవారి ప్రేమను కాదని.. తాత్కాలిక ఆనందం కోసం దేనికైనా తెగిస్తున్నారు.



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** భర్త వేధింపులు తాళలేక భార్య ఆత్మహత్య ! కట్నం కోసం ఆలిని చంపిన భర్త ! తాగిన మైకంలో భార్యను రోకలితో మోదిన భర్త ! ఇటువంటి వార్తలు అనేకం చూశాం. కానీ ఒక ప్రాణం తీయడం కంటే దారుణం మరోటి ఉండదు ! అదీ.. తన ఇల్లు వదిలి, పరాయి ఇంటిని తన ఇంటిగా మల్చుకునేందుకు సిద్ధపడి వచ్చిన వేరొక ఇంటి యువరాణిని తీసుకువచ్చి తన ఇంటి కలల పంటను నిర్దయగా చిదిమేయడం ఎంత ఘోరం ! సక్రమంగా లేని బంధాలో... కొత్తగా పుట్టుకొచ్చిన అక్రమ సంబంధాలో... ఈ హత్యలకు కారణమవుతున్నాయి. మాయమైపోతున్న మానవత్వమా.? అదృశ్యమవుతున్న మానవ సంబంధాలా.? నానాటికీ ఇరుకిరుకుగా మారిపోతున్న ఇరుకు హృదయాలా .? ఆధిపత్య భావనలా.? తిరుగుబాటులా.? ఇలా ఏవైతేనేం.. ఈ లెక్కలూ అంతూ పొంతూ లేనివే ! బయటకు వచ్చినవి కొన్నే అయితే బయటకు రానివి ఇంకెన్నో అని ప్రస్తుతం హాట్ టాపిక్. సీన్ కొంత రివర్స్ అయినట్టు కనిపిస్తున్నది. ఇప్పుడు కొత్త శీర్షికలతో కొత్త నేరాలు ఆందోళనకు గురి చేస్తున్నాయి. భర్తను చంపిన భార్య ! ప్రియురాలి కోసం ఆమె భర్తను చంపిన ప్రియుడు ! ఇవీ ఇప్పుడు యావత్ కుటుంబ వ్యవస్థలను కలవరపాటుకు గురి చేస్తున్న కొత్త ధోరణలు ! పెళ్లయిన కొన్ని రోజులకే మేఘాలయలో హనీమూన్ కు వెళ్లినప్పుడు పథకం ప్రకారం చేసిన హత్య ఒక నిదర్శనం ! తెలంగాణలోనే ప్రియుడిని పురికొల్పి భర్తనే హత్య చేయించిన నవ వధువు ఘటన మరో సాక్ష్యం! తాజాగా మరోటి ! ఒకటా రెండా.? పెళ్లికి ముందే ఉన్న సంబంధాలతో జరిగే హత్యలు కొన్నయితే... పెళ్లై ఒకరో ఇద్దరో పిల్లలు పుట్టిన తర్వాత కూడా ఈ అక్రమ సంబంధాలు వెలుగులోకి వచ్చి, లేదా అనుమానించి జరుగుతున్న హత్యలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఐక్య రాజ్య సమితి విభాగం నిర్వహించిన అధ్యయనంలో భారతదేశంలో ఏటా సగటున 275 మంది భర్తలను వారి భార్యలు హత్య చేస్తున్నారని, భర్తల చేతిలో 225 మంది భార్యలు హత్యకు గురవుతున్నారని తేలడం నివ్వెరపరుస్తున్నది.

### అనాథలవుతున్న చిన్నారులు..

నిజానికి మొగుడు పెళ్లాల కొట్లాట అనేది టీవీలు, మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్ లేదా సోషల్ మీడియా వంటివి లేని సమయం నుంచి ఉన్నాయి. అయితే ఇప్పటి కాలంలో అవి ఆందోళన కలిగించేంత తీవ్రరూపం తీసుకుంటున్నాయి. తన భర్తనో, భార్యనో, ప్రియురాలినో, ప్రియుడినో కర్కశంగా చంపేంత స్థాయికి వెళ్లిపోతున్నాయి. తెల్లారేసరికి పత్రికల్లో వార్తాంశాలుగా మారుతున్నాయి. ఆ ఘటనలు, హత్యలు జరిగిన తీరు, దాన్ని దాచి పెట్టేందుకు జరిగిన ప్రయత్నాలు, దొరికిపోయిన నేరస్తుల గురించి రాసుకుంటూ పోతే.. అంతూ పొంతూ ఉండదు. ఒకడు తనతో సహజీవనం చేస్తున్న ఒక యువతిని ముక్కలు ముక్కలుగా నరికి ఢిల్లీలో వేర్వేరు ప్రాంతాల్లో పడేసిన ఘటనలు చదివాం. భర్త శవాన్ని డ్రమ్ముల్లో, రిఫ్రిజిరేటర్లలో దాచి పెట్టిన ఉదంతాలు చూశాం. భార్యదో, ప్రియురాలితో.. ప్రియుడిదో.. ఎవరిదైతేనేం.. సూట్ కేసులో శవాన్ని పెట్టి రైల్వే స్టేషన్లలోనో, మనుషులు తిరగని ప్రాంతాల్లోనూ పడేసిన వైనాలూ విన్నాం. కరడుగట్టిన నేరగాళ్లే నేటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం దెబ్బకు హడలెత్తిపోతుంటే.. పోలీసులు పట్టించుకోరు... వాళ్ల కన్నుగప్పి నేరం నుంచి సులభంగా తప్పించుకోవచ్చన్న అతి తెలివితో ప్లాన్లు వేస్తుండటం ఒక ఎత్తు! ఇక్కడ సమిధలవుతున్నది అన్నెంపున్నెం ఎరుగని చిన్నారులే ! తండ్రి చనిపోయి.. తల్లి జైలుకు వెళ్లి.. సమాజం ఛీత్కరిస్తుంటే.. ఆ పసి హృదయాలు ఎలా తట్టుకుంటాయన్న ఇంగితజ్ఞానం కూడా కొరవడుతున్న పరిస్థితి కనిపిస్తున్నది. విచిత్రం ఏమిటేంటే.. ఇటువంటి ఉదంతాలు పత్రికల్లో చదివీ.. టీవీల్లో చూసి కూడా ఇటువంటి ఘాతుకాలకు పాల్పడుతూనే ఉన్నారు.

### ఐదేళ్లలో 785 మంది భర్తల హత్య..

2020 నుంచి 2024 మధ్యకాలంలో కేవలం ఐదు రాష్ట్రాల్లోనే భార్యల చేతిలో 785 భర్తలు హత్యకు గురయ్యారు. ఇటువంటి దారుణాలు ఎక్కువగా ఉత్తరప్రదేశ్, బీహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో రికార్డయినట్టు నేషనల్ క్రైమ్ బ్యూరో లెక్కలు చెబుతున్నాయి. ఆ వివరాల ప్రకారం... 2020 నుంచి 2024 మధ్యకాలంలో ఈ ఐదు రాష్ట్రాల్లోనే 785 మంది భర్తలు.. తమ భార్యలు లేదా తన భార్య ప్రియుడి చేతిలో లేదా వారు పెట్టుకున్న కిరాయి హంతకుల చేతిలో హత్యలకు గురయ్యారు. రాష్ట్రాల వారీగా చూసినప్పుడు ఉత్తర ప్రదేశ్ లో 2020లో 45 మంది భర్తలు హత్యకు గురికాగా, 2024 నాటికి అది 62కు పెరిగింది. బీహార్లో 2020లో 30 మంది భర్తలు తమ భార్యల కారణంగా హత్యకు గురైతే 2024లో అవి 42కు పెరిగాయి. 2024లో రాజస్థాన్లో 35 మంది, మహారాష్ట్రలో 25 మంది, మధ్యప్రదేశ్లో 22 మంది భర్తలు హత్యలకు గురైనట్టు నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో లెక్కలు చెబుతున్నాయి. ఇటీవలి మేఘాలయ హనీమూన్ ఘటన తర్వాత ఒక యువకుడు తాను పెళ్లిచేసుకోబోయే యువతికి వేరే ఇష్టాలు ఉంటే తెలిసినవారెవరైనా తనకు చెప్పి పుణ్యం కట్టుకోవాలని, పెళ్లి తర్వాత ఘోరపరిణామాలకు తాను సిద్ధంగా లేనని సామాజిక మాధ్యమాల్లో పెట్టిన పోస్టు.. హాస్యాస్పదంగా.. సరదాగా కనిపించినా.. దానిలో ఎంతో నిగూఢ భావన ఉందో అర్థం చేసుకోవచ్చు అని పలువురు యువకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఏసీబీ చేతికి అవినీతి అధికారుల చిట్టా

- జిహెచ్ఎంసి సర్కిల్-18 ఏసీపీపై ఫిర్యాదు
- జిహెచ్ఎంసి లో టౌన్ ప్లానింగ్ ఏసీపీ ల అవినీతిపై చర్యలకు టీజేఎస్ఎస్ విన్నపం
- పది నెలల్లోనే రూ.కోట్లు అక్రమ సంపాదించిన అధికారులు అవినీతి నిరోధక శాఖకు ఫిర్యాదు




**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో టౌన్ ప్లానింగ్ విభాగం నందు ఏసీపీలు, సెక్షన్ ఆఫీసర్లు, చైన్ మెన్ లు భారీగా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని వారిపై ఆదాయంకు మించిన అక్రమాస్తులు కలిగి ఉన్నారన్న అంశంపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం అధికారులు కోరారు. ఖైరతాబాద్ జోనల్ జిహెచ్ఎంసి సర్కిల్ -18 జూబ్లీహిల్స్లో విధులు నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ (ఏసిపి) ఇంజ శ్రీనివాస్, మాజీ సెక్షన్ ఆఫీసర్ చంచల సుధాకర్ల అవినీతి పర్వం ఏసీబీ చేతికి వెళ్లింది. ఈ మేరకు సోమవారం బంజారాహిల్స్ లోని అవినీతి నిరోధక శాఖ ప్రధాన కార్యాలయంలో తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం (టీజేఎస్ఎస్) లిఖితపూర్వక ఫిర్యాదుచేసింది. బకాసురల అక్రమ సంపాదన, అవినీతి బాగోతాలు సహా అన్ని విషయాలను ఉన్నతాధికారుల దృష్టికి సంఘం నాయకులు తీసుకువెళ్లారు. పత్రికలో వస్తున్న కథనాలను, సంబంధిత ఆధారాలను కూడా అందజేశారు. గత పది నెలలుగా బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, షేక్పేట్లలో జరిగిన అన్ని అక్రమ నిర్మాణాలలో ఏసీపీ, సెక్షన్ ఆఫీసర్ కలిసి చేసిన అక్రమ వసూళ్ల దందాపై ఏసీబీ కూడా ఫోకస్ పెట్టినట్టు తెలిసింది. ప్రైవేటు వ్యక్తులను పెట్టుకుని ఏయే పద్ధతుల్లో అక్రమ వసూళ్లు చేశారనే అంశాలపైనా ఆరాతీసినట్టు సమాచారం. అక్రమ నిర్మాణాలకు జిహెచ్ఎంసి నిబంధనల ప్రకారం నోటీసులు కూడా సరైన సమయంలో ఇవ్వకుండా సెటిల్మెంట్లు చేసుకుంటున్నారని కోర్టు స్టే ఆర్డర్లు సైతం నిర్మాణదారులకు ఇప్పిస్తూ పెంచిపోషించారని ఏసీబీ దృష్టికి తీతీసుకువెళ్లారు. మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ లో అక్రమ నిర్మాణదారు తో చేతులు కలిపి కోర్టులను కూడా తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. దీంతో సర్కిల్ 18పై ఏసీబీ శాఖ ప్రత్యేక దృష్టిసారించినట్టు సమాచారం. జిహెచ్ఎంసి ల అవినీతి బకాసురల ఆగడాలను కూకటి వేళ్లతో పెకిలించడానికి బాధితులు ఎవరైనా ఉంటే ముందుకు రావాలని, వాళ్ల నిర్మాణానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవినీతి అధికారులపై చర్యలు తీసుకుంటామని అధికారుల నుంచి వేధింపులు ఎదుర్కొన్నవారు సైతం ఉన్నతాధికారులను సంప్రదించి ఫిర్యాదుచేయాలని టీజేఎస్ఎస్ నాయకులు కోరారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి జంగం అంజయ్య జన్మదిన వేడుకలు



బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని దుండ్రపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధానకార్యదర్శి, ప్రముఖ న్యాయవాది జంగం అంజయ్య జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మంగళవారం ఆయన శ్రేయోభిలాషుల,మిత్రుల సమక్షంలో కేక్ కట్ చేయించి, మిఠాయిలు పంచి, జంగం అంజయ్య నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ, బోయినిపల్లి మండలాభివృద్ధికి పాటుపడడంలో ఆయనకు భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, మరిన్ని ఉన్నతపదవులు చేపట్టాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంజయ్య మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# నాచారం ఈఎస్ఐ రోగుల మరుగు దొడ్ల అద్వాన్న దుస్థితి

**- కనబడుతున్న అధికారుల పూర్తి బాధ్యతారాహిత్యం**









**నాచారం( ప్రశ్న న్యూస్)** ఈఎస్ఐ ఆసుపత్రుల నిర్వహణ అత్యంత దారుణంగా తయారవుతుంది. కోట్ల నిధులు వస్తున్న స్వాహా అవుతున్నాయి తప్ప రోగులకు సరైన సౌకర్యాలు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలం చెందుతున్నారు. నిధులు స్వాహా చేయడం తప్ప సమస్యలు తీర్చడం లేదని రోగులు ఎన్నిసార్లు మొత్తుకున్న పట్టించుకునే నాధుడు లేకుండా పోయాడు.అనారోగ్యం తో ఈఎస్ఐ లో అడ్మిట్ అయిన రోగులు, వారి వెంట ఉన్న అటెండర్లు ఎదుర్కొంటున్న అవస్థలు అంతా ఇంతా కాదు ఒకింత నరకాన్ని అనుభవిస్తున్నారనడంలో సందేహం లేదు. అనేకమంది రోగులు వారి అటెండర్లు ప్రతిరోజు నరకాన్ని చూస్తున్నారు. ట్రీట్మెంట్ అందక కాదు మరుగుదొడ్ల నిర్వహణ లేక, కనీస అవసరాలు తీర్చుకోవడానికి సౌకర్యాలు సరిగా లేక అవస్థలు ఎదుర్కొంటున్న కార్మిక ఉద్యోగులు. ఉదయం సమయంలో అయితే కొన్ని వార్డుల్లో ప్రతిరోజు కొంతమంది రోగులు వారి వెంట ఉన్న అటెండర్లు నరకాన్ని అనుభవిస్తున్నారు. ఈ విషయం అధికారులకు తెలియదు, అవగాహన లేదు అనుకుంటే పొరపాటే, ముఖ్యంగా నాచారం ఈఎస్ఐ ఆసుపత్రిలో ఇన్ పేషెంట్ బ్లాకు మూడవ అంతస్తులోని ఏఎంసీ వార్డులో మరుగుదొడ్లు, బాత్రూంలు సరిగా లేని పరిస్థితి, ఉన్నవి మెయింటెనెన్స్ కరువై వికారం కలిగిస్తున్న పరిస్థితులు. పారిశుద్ధ్య కార్మికులు శుభ్రం చేయక వదిలివేయడం ఇన్చార్జీలు పట్టించుకోకపోవడంతో దుర్గంధంతో ముక్కులు పగిలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాత్రూంల బెడద ఉందని తెలిసినా పట్టించుకోని అధికారులు, అధికారుల అలసత్వం, పర్యవేక్షణ లోపం వల్ల కనీసం ఉన్నవైనా పరిశుభ్రంగా లేని పరిస్థితి. ఒక్క వార్డులో ఐదు రూము లు, రూమ్ కి ఆరు బెడ్ లు మొత్తంగా 30 బెడ్ లు ఉన్నాయి. 30 బెడ్ లు అంటే 30 మంది పేషెంట్లు,వారి తో పాటుగా 30 మంది అటెండర్లు మొత్తం కలిపితే 60 మంది ఉంటారు. 60 మందికి ఉన్న బాత్రూములు రెండు మాత్రమే లేడీస్ కి ఒకటి, జెంట్స్ కి ఒకటి అందులోనూ ఒక్కరు మాత్రమే వెళ్లగలిగే అవకాశం ఉంది. రెండవ వ్యక్తి టాయిలెట్ వెళ్లడానికైనా , ముఖం కడుక్కోవడానికయినా అవకాశం లేని విధంగా బాత్రూం ఒకటి మాత్రమే ఉంది, తిన్న తర్వాత కనీసం చేతులు, ప్లేట్లు కడుక్కోవడానికి వాష్ బేసిన్ లేని సింకు ఒకటి మాత్రమే బాత్రూంలోనే అటాచ్డ్ అయిఉంది. పక్కవార్డ్ లోకి వెళదామంటే ఆ వార్డులో ఉన్న వార్డ్ బాయ్స్, ఆయాలు వెళ్ళనివ్వరు, ఆ వార్డు పేషెంట్లు ఈ వార్డులోకి రాకూడదనీ, ఈ వార్డ్ బాత్రూంలు వాడకూడదని పేషంట్లతో వారి అటెండర్ లతో గొడవకు దిగితున్న సంఘటనలు రోజు జరుగుతున్నాయి. పక్క వార్డ్ లోకి వెళ్లినా బాత్రూంలు స్టాఫ్ ఇంట్లో వి వాడట్లేదు కదా ఆస్పత్రి వే వాడుతున్నాం కదా అనవసరంగా మాతో గొడవలు చేస్తున్నారని అని రోగులు వారితో ఉన్న అటెండర్లు తమ గోడును వెల్లబోసుకుంటున్నారు. ఫ్లోర్లోని రిసెప్షన్ హాల్ లో ( విజిటర్ల కోసం) ఏర్పాటుచేసిన బాత్రూం లు అయితే పూర్తి అపరిశుభ్రంగా మెయింటెనెన్స్ లేకుండా, తాళాలు వేయబడి ఉంటున్నాయి. ఒకవేళ తాళం తీసి ఉంటే అత్యవసర పరిస్థితిలో బాత్రూం వాడవలసి వస్తే వాడిన వ్యక్తి రోగాల బారిని పడే విధమైన స్థితిలో ఉన్నాయి. జెంట్స్ మరుగుదొడ్ల కైతే తాలాలు వేసి డోర్ హ్యాండిల్స్ లేని పరిస్థితిలు. ఈ విధంగా ఒక్క ఫ్లోర్ లోనే ఇలా ఉంటే ఇక మిగతా వాటి పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటివి పూర్తిగా అధికారుల, సూపరిండెంట్ వైఫల్యం, అసంపూర్తి, అనాలోచిత నిర్ణయాల నే చెప్పవచ్చు.

### డిస్పెన్సరీలలో డాక్టర్ల, మందుల కొరత

ఈ మధ్యకాలంలో ఈఎస్ఐ డిస్పెన్సరీ ల్లో డాక్టర్ లు లేక డిస్పెన్సరీలను క్లబ్ చేస్తున్న సంఘటనలు, మందుల సరఫరా సరిగా లేక రోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు అనేకంగా ఎదురవుతున్నాయి. ఒకానొక సమయంలో ఈఎస్ఐ అంటేనే నరకం గా ఫీలవుతున్న సందర్భాలు ఎదురవుతున్నాయి. కార్మికుల నుంచి వసూలు చేసిన నిధుల్ని దుర్వినియోగ పరచకుండా కార్మిక సంక్షేమానికి, ఆసుపత్రుల్లో వారి సౌకర్యాల ఉపయోగార్థం వాడాలని కార్మిక ఉద్యోగులు కోరుతున్నారు. దీనిపై కేంద్ర కార్మిక సంక్షేమ శాఖ అధికారులు, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ప్రజల సమస్యలే తన సమస్యలుగా భావించే సేవాతత్పరుడు కూస రవీందర్

- రాజన్న జిల్లాలో ప్రజల మన్ననలు పొందిన ముంపు గ్రామాల ఐక్యవేదిక అధ్యక్షులు రవీందర్
- ఆయన ఉత్తమ సేవలను ప్రభుత్వం గుర్తించి సముచిత స్థానం కల్పించాలి
- పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్)** గత రెండు దశాబ్దాలుగా ప్రజల మధ్యన ఉండే నాయకుడిగా,చొప్పదండి నియోజకవర్గంలో నీతి, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన వ్యక్తి కూస రవీందర్. ముంపు గ్రామాల సమస్యలపట్ల విరామం లేకుండా పోరాటం చేస్తూ, ఎక్కడ ఎవరికైనా ఆపద వచ్చిందంటే "నేనున్నాను" అనే అభయ హస్తం అందించే వ్యక్తిగా ఆయన పేరు పొందారు. ఒక సామాన్య కార్యకర్తగా రాజకీయ జీవితం ప్రారంభించి, అంచెలంచెలుగా ఎదుగుతూ, ప్రస్తుతం రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ సెల్ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం పటిష్టంగా కృషి చేస్తున్నారు. పదవి ఉన్నా, లేకపోయినా ప్రజల సేవలో నిత్యం లీనమై ఉంటూ, ముంపు గ్రామాల సమస్యల పరిష్కారంలో తన జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తిగా ప్రజల హృదయాలలో ప్రత్యేక స్థానం సంపాదించారు.

### కూస రవీందర్ రాష్ట్ర స్థాయి నాయకులు

మంత్రి పొన్నం ప్రభాకర్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లతో సత్సంబంధాలు కలిగి, పార్టీలకతీతంగా మానవతా దృక్పథంతో పేద ప్రజలకు సహాయం చేస్తున్నారు. విభిన్న పార్టీల నేతలతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగిస్తూ, రాజకీయ విభేదాలను వ్యక్తిగతంగా తీసుకోకుండా సహనం, సహనతనం ఉట్టిపడే విధంగా వ్యవహరిస్తున్నారు.

### 50 కి పైగా కేసులు

ప్రజా సమస్యలపై ఉద్యమించిన ఆయనపై గతంలోనే 50 కి పైగా కేసులు నమోదయ్యాయి. అయినా ఒక్క అడుగు కూడా వెనక్కి వేయకుండా కాంగ్రెస్ కార్యకర్తల్లో పోరాట పటిమను నింపిన నాయకుడిగా చరిత్రలో నిలిచారు.

### ఆయన సేవలను గుర్తించి సముచిత స్థానం కల్పించాలి

ఈ నేపథ్యంలో, ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రజా ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి తగిన గౌరవ స్థానం కల్పించాలని కోరుతున్నాం. పార్టీ కోసం నిరంతరం పనిచేసే నిరాపేక్ష కార్యకర్తలకు రాబోయే నామినేటెడ్ పోస్టుల్లో గౌరవమైన పదవి ఇవ్వాలని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కోరుతున్నారు.

## విద్యానగర్ డివిజన్‌లో వారాల నర్సింగం పర్యటన

- సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
- విజయదుర్గ కాలనీ అభివృద్ధిపై వాసుల సమావేశంలో.... వారాల నర్సింగం





**బోయినిపల్లి/కరీంనగర్,(ప్రశ్న న్యూస్)** కరీంనగర్ నగరంలోని 21వ డివిజన్ పరిధిలోని విద్యానగర్, విజయదుర్గ కాలనీ వాసులు తమ కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్షించేందుకు మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు,ప్రముఖ సామాజిక వేత్త వారాల నర్సింగం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు కాలనీ అభివృద్ధి పనులను పరిశీలించి, కాలనీవాసుల నుంచి విస్తృతంగా సమస్యలు విన్నారు.

నీటి సరఫరా, రోడ్ల పునరుద్ధరణ, డ్రైనేజీ సమస్యలు వంటి అంశాలపై కాలనీ వాసులు తమ అభ్యంతరాలు తెలిపారు. వీటన్నింటిని గమనించిన వారాల నర్సింగం సంబంధిత అధికారులను,అవసరమైతే పార్టీ నాయకులను కలిసి, సమస్యల పరిష్కార దిశగా తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా నర్సింగం మాట్లాడుతూ"మీ నమ్మకంతో నన్ను ఆహ్వానించి సమస్యలు తెలియజేసినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదాలు. ప్రజాసేవలో ఇది నా బాధ్యతగా భావిస్తున్నాను," అని వారాల నర్సింగం తెలిపారు.

## సైబర్ సెక్యూరిటీపై విద్యార్థులకు అవగాహన



**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** మేడ్చల్ జిల్లా గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని నరసింహా రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో, గ్రామీణ పాఠశాల విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. భారత ప్రభుత్వ శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వ శాఖకు చెందిన శాస్త్ర, సాంకేతిక విభాగం (డి.ఎస్.టి ) ద్వారా అమలవుతున్న పిల్లల కేంద్రిత అవగాహన కార్యక్రమం కింద నేషనల్ కౌన్సిల్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ కమ్యూనికేషన్ ప్రోత్సాహంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సైబర్ సెక్యూరిటీలో కెరీర్ అవకాశాలపై అవగాహన కార్యక్రమం పేరిట నిర్వహించిన ఈ సదస్సులో విద్యార్థులకు సైబర్ హ్యాకింగ్ ప్రమాదాలు, ఆన్‌లైన్ భద్రత, డేటా గోప్యత, భవిష్యత్తులో ఐటీ రంగంలో ఉన్న అవకాశాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. విద్యా, ఉద్యోగ అవకాశాలు: సైబర్ సెక్యూరిటీలో ఉన్న విద్యా కోర్సులు, పరిశోధన, ఉద్యోగ మార్గాలపై విద్యార్థులను విద్యాబోధన చేయడం.సాధనాలు వనరులు,పాఠశాల స్థాయిలో సైబర్ సెక్యూరిటీకి అవసరమైన వివిధ టూల్స వనరులను పరిచయం చేయడం వంటి ఎన్నో లక్ష్యాలు గా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పెబ్బేరు లోని జెడ్ పి హై స్కూల్ ప్రాంగణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రధాన పరిశోధకులు డా. పి. దిలీప్ కుమార్ రెడ్డి అధ్యక్షత వహించగా, డా. ఎం. శోభన్ సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమం చేపట్టడంలో కళాశాల చైర్మన్ జె నరసింహా రెడ్డి, కార్యదర్శి జె త్రిశూల్ రెడ్డి , కోశాధికారి జె త్రిలోక్ రెడ్డి , డైరెక్టర్ డా.ఏ మోహన్ ప్రిన్సిపల్ డా. ఆర్ లోకనాథం సహకారం, ప్రోత్సాహం అందించారు. వారి మార్గదర్శకత, ధృడ సంకల్పం వలన ఈ కార్యక్రమం మరింత సక్సెస్ అయిందని ప్రధాన పరిశోధకులు డా. పి. దిలీప్ కుమార్ రెడ్డి తెలిపారు.

## పారిశుద్ధ్య నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యత కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి** సుల్తానాబాద్ పట్టణంలో పారిశుధ్య నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యత కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ పట్టణంలో పర్యటించి నిర్మాణంలో ఉన్న వృద్ధాశ్రమం, మెంటలీ డిజేబుల్ హోమ్, చిల్డ్రన్ హోమ్, షాపింగ్ కాంప్లెక్స్ పనులను పరిశీలించారు. అనంతరం సుల్తానాబాద్ పురపాలక కార్యాలయంలో పారిశుధ్య నిర్వహణ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ సుల్తానాబాద్ లోని వృద్ధాశ్రమం, మెంటలీ డిజేబుల్ హోమ్, చిల్డ్రన్ హోమ్ పెండింగ్ పనులు వేగంగా పూర్తి చేసి 2 నెలల్లో ఈ భవనాలను ప్రారంభించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ భవనాలలో వృద్ధులకు పిల్లలకు అనుకూలంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. షాపింగ్ కాంప్లెక్స్ పనులను సైతం 2 నెలల వ్యవధిలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బి శాఖ అధికారులను ఆదేశించారు. సుల్తానాబాద్ పట్టణంలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రాధాన్యత కల్పించాలని, రోడ్లపై చెత్త, ప్లాస్టిక్ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధులు నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వన మహోత్సవం హ కార్యక్రమం కింద సుల్తానాబాద్ మున్సిపాలిటీకు కేటాయించిన లక్ష్యం మేరకు గుంతల తవ్వకం పనులు పూర్తి చేసి నాటికి మొక్కలు నాటాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సుల్తానాబా ద్ జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, ఆర్,బీ ఈఈ భావ్ సింగ్, పంచాయతీ రాజ్ ఈఈ గిరిష్ బాబు, మున్సిపల్ కమిషనర్ రమేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ద్వారా గ్రామాల్లో 'వెలుగు' నింపుతాం

**లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి.**

**కమాన్ పూర్** కమాన్ పూర్ మండలంలోని పలు గ్రామాల్లో లైన్స్ క్లబ్ ద్వారా వీధిదీపాలు అందించి గ్రామాల్లో వెలుగు నింపుతున్నామని లయన్స్ క్లబ్ చైర్మన్ సాన రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బచ్చుల ప్రసాద్ కారోబార్ రాచకొండ భీమరాజులకు 50 విద్యుత్ దీపాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్ క్లబ్ ద్వారా ఇప్పటికే జూలపల్లిలో 100 కమాన్ పూర్ గ్రామపంచాయతీకి 100 గుండారంలో 50 విద్యుత్ దీపాలు అందజేయడం జరిగిందని అన్నారు. లయన్ ల ద్వారా మరిన్ని సేవలు చేసేందుకు ముందు వస్తున్నామని అన్నారు. ఆగస్టు 4న రొంపికుంట గ్రామంలో రేకుర్తి కంటి ఆస్పత్రి వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో లయన్ 320జి కో ఆర్డినేటర్ డాక్టర్ అశోక్ కుమార్, లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, కమాన్ పూర్ లయన్స్ క్లబ్ సభ్యులు మచ్చ గిరి రాము, బండ సాయి శంకర్, గాదెబాలు, జబ్బార్ ఖాన్, జూలపల్లి మాజీ ఉపసర్పంచ్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.33బిసి లకు 42 శాతం రిజర్వేషన్ అమలు కాకుంటే భూకంపం సృష్టిస్తాం

## తెలంగాణలో స్థానిక ఎన్నికల సందడి.. త్వరలోనే నోటిఫికేషన్..!




**బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో అందరూ ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలకు త్వరలోనే నగారా మోగనుంది. ఈ మేరకు గ్రామాలలో హడావిడి మొదలు కాగా...త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చే పనిలో పడ్డారు అధికారులు. అందుకు సంబంధించిన గ్రౌండ్ వర్క్ ను ముందుగా పూర్తి చేస్తున్నారు. గత సంవత్సర కాలంగా గ్రామాలలో సర్పంచులు లేకపోవడంతో.. ప్రత్యేక అధికారులతో నే పరిపాలనను కొనసాగిస్తున్నారు. ఆశావహులు ఎపుడు ఎన్నికలు వస్తాయా అని గత సంవత్సర కాలంగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుగా ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. ఈ మేరకు అధికారులకు సూచనలు కూడా చేసింది. ఎంపీటీసీ ఎన్నికల తర్వాత సర్పంచ్ ఎన్నికలు ఉండేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పోలింగ్ సిబ్బంది డేటా ను సిద్ధం చేయాలని కలెక్టర్లను ఎన్నికల సంఘం ఆదేశించింది. ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలలో నమోదైన రిటర్నింగ్,సహాయ రిటర్నింగ్, ప్రిసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బంది వివరాలను మరోసారి పరిశీలించాలని,ఈ సందర్భంగా ఈసీ సూచించినట్లు తెలుస్తోంది. అలాగే రాష్ట్రంలోని జిల్లా, రెవెన్యూ, డివిజన్, మండలం, పంచాయతీలతో పాటు వార్డుల సంఖ్య ఆధారంగా..పూర్తి వివరాలు అందుబాటులో ఉండాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో త్వరలోనే పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.తెలంగాణ రాష్ట్రంలో అందరూ ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలకు త్వరలోనే నగారా మోగనుంది. ఈ మేరకు గ్రామాలలో హడావిడి మొదలు కాగా...త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చే పనిలో పడ్డారు అధికారులు. అందుకు సంబంధించిన గ్రౌండ్ వర్క్ ను ముందుగా పూర్తి చేస్తున్నారు.

## తీన్మార్ మల్లన్న పై దాడిని ఖండిస్తూ నల్ల రిబ్బెనలతో నిరసన

**మంచిర్యాల** పట్టణంలోని ఐబి చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద మొన్న తీన్మార్ మల్లన్న పై జరిగిన దాడిని ఖండిస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ నాయకులు గుమ్ముల శ్రీనివాస్ మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న అనుచిత వాక్యాలు చేశాడు అని చెప్పి తెలంగాణ జాగృతి కార్యకర్తలు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆఫీస్ పై దాడి చేయడాన్ని బీసీ సమాజం పై దాడిగా భావిస్తున్నాం ప్రజాస్వామ్యంలో దాడులు చేయడం మన సంస్కృతి కాదు మల్లన్న పై దాడికి ఉసిగొలిపిన జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత బేషర్టుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం తీన్మార్ మల్లన్న పార్టీ పెడితే మా పప్పులు ఉడకవని అన్న ఉద్దేశంతో దాడికి పాల్పడిందని భావిస్తున్నాం ఇలాంటి ఘటన పునరావృత్తం అయితే కలవకుంట్ల కవిత బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదు అని హెచ్చరిస్తున్నాం. తీన్మార్ మల్లన్నకు బీసీ సమాజం అండగా నిరుస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం

## విషరహిత పంటలకై విలాసాగర్ రైతులకు ప్రకృతి వ్యవసాయ శిక్షణ

- "అయిూ స్వచ్ఛంద సంస్థ" వ్యవస్థాపకులు : శ్రీకాంత్ సహకారంతో....రైతులకు శిక్షణ
- మండల వ్యవసాయ అధికారి : ప్రణీత



**బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలంలోని విలాసాగర్ గ్రామంలో మంగళవారం ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 125 మంది రైతులను గుర్తించి శిక్షణ ఇచ్చారు. రసాయనాల రహితంగా,విషరహిత పద్ధతుల్లో పంటల దిగుబడులు పెంచే ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించడమే ఈ శిక్షణ ఉద్దేశ్యంగా జరిగింది.ఈ శిక్షణకు "అయిూ"స్వచ్ఛంద సంస్థ స్థాపకులు శ్రీకాంత్ సహకారాన్ని అందించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ, "ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడకుండానే ప్రకృతి పద్ధతుల్లో వ్యవసాయం చేయడం వల్ల పెట్టుబడి తగ్గుతుందే కాకుండా, ఆరోగ్యానికి హానికరం కాకుండా నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చు" అని తెలిపారు. ఒక్క దేశీ ఆవుతోనే జీవామృతం, భీజామృతం వంటి ప్రకృతి ఎరువులు తయారు చేసుకొని వ్యవసాయం చేయాలని ఆయన సూచించారు.అనంతరం మండల వ్యవసాయ అధికారి ప్రణీత మాట్లాడుతూ, "ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, రైతుల ఆదాయాన్ని పెంచడంలో ఈ శిక్షణ కీలకపాత్ర పోషిస్తుంది. రైతులు ఈ పద్ధతులను అమలు చేస్తే పొలాల్లో ఆరోగ్యకరమైన పంటలు పొందడమే కాకుండా, ఖర్చులు తగ్గించి లాభాలు పొందవచ్చు" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి రజిత,అధిక సంఖ్యలో రైతులు, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.



# పూజా హెగ్డే సాలిడ్ రీ-ఎంట్రీ

అందాల భామ పూజా హెగ్డే టాలీవుడ్‌లో వరుస చిత్రాల్లో నటించి స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. అయితే, బాలీవుడ్‌లో అవకాశాలు రావడంతో తెలుగులో సినిమాలను తగ్గించింది. లేటెస్ట్ గా రజినీకాంత్ 'కూలీ' మూవీలో 'మోనిక' సాంగ్‌తో మెరిసి మరోసారి అదిరిపోయే క్రేజ్ దక్కించుకుంది. ఇప్పుడు ఈ బ్యూటీ టాలీవుడ్‌లో మళ్లీ సాలిడ్ రీ-ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. దుల్కర్ సల్మాన్ నటించబోయే నెక్ట్స్ సినిమాలో హీరోయిన్‌గా పూజా హెగ్డే ఛాన్స్ దక్కించుకున్నట్లు తెలుస్తోంది. సుధాకర్ చెరుకూరి SLV సినిమాస్ బ్యానర్ లో ప్రొడ్యూస్ చేయనున్న సినిమాలో వీరిద్దరు కలిసి నటించబోతున్నట్లు తెలుస్తోంది.ఈ కాంబో ఆడియన్స్ కు సరికొత్తగా కనిపిస్తుందని మేకర్స్ అంటున్నారు. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఏదేమైనా పూజా హెగ్డే తెలుగులో చాలా రోజుల తర్వాత చేస్తున్న సినిమా కావడంతో ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ అవుతోంది.



## 'జూనియర్' కోసం శ్రీలీల కళ్లు చెదిరే

# రెమ్యూనరేషన్

టాలీవుడ్‌లో తెరకెక్కిన లేటెస్ట్ మూవీ 'జూనియర్' రిలీజ్‌కు రెడీ అయింది. కిరీటి హీరోగా ఇంట్రడ్యూస్ అవుతున్న ఈ సినిమాను రాధాకృష్ణ డైరెక్ట్ చేస్తున్నారు. ఇక ఈ సినిమాలో యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తుండటంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ అయింది. దీనికి తోడు ఈ సినిమా నుంచి రిలీజ్ అయిన ప్రమోషనల్ కంటెంట్ ఈ సినిమాపై పాజిటివ్ బజ్ క్రియేట్ అయ్యేలా చేసింది. అయితే, ఈ సినిమాలో నటించేందుకు శ్రీలీల భారీగా రెమ్యూనరేషన్ తీసుకున్నట్లు తెలుస్తోంది. శ్రీలీల దాదాపుగా రూ.4 కోట్ల పారితోషికం అందుకుందని కర్ణాటక మీడియా కోడై కూస్తోంది. హీరో కొత్త వాడు కావడంతోనే శ్రీలీల ఈ స్థాయి రెమ్యూనరేషన్ తీసుకున్నట్లు తెలుస్తోంది. సాధారణంగానే శ్రీలీల స్టార్ హీరోల సినిమాల్లో నటించేందుకు గాను రూ.2 కోట్లు పైగానే తీసుకుంటుంది. తన స్టార్‌డం పక్కన పెట్టి కొత్త కుర్రాడితో నటిచినందుకు గాను ఆ రేంజ్ రెమ్యూనరేషన్ తీసుకోవడం తప్పేం లేదు అంటూ కన్నడ సినీ వర్గాల్లోనూ టాక్ వినిపిస్తోంది. శఇక ఈ సినిమాలో జెనీలియా మరో కీలక పాత్రలో నటిస్తోంది. ఈ మూవీకి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తుండగా సాయి కొర్రపాటి ప్రొడ్యూస్ చేశారు. జూలై 18న ఈ చిత్రం గ్రాండ్ రిలీజ్‌కు రెడీ అవుతోంది.

## స్టంట్ మాస్టర్

# మరణం

### దర్శకుడి మీద పోలీస్ కేస్



రజనీకాంత్ తో వరసగా రెండు సినిమాలు కాలా, కబాలి చేసిన దర్శకుడిగా పా రంజిత్ కు తెలుగు ప్రేక్షకుల్లో గుర్తింపు ఉంది. అవి ఆశించిన ఫలితాలు అందుకోలేదు కానీ వీటికన్నాముందు కార్తీతో తీసిన మద్రాస్ తన బెస్ట్ వర్కని చెప్పొచ్చు. అయితే నేటివిటీ సమస్య వల్ల మన దగ్గర డబ్బింగ్ కు నోచుకోలేదు. గత ఏడాది తంగలాన్ రూపంలో విక్రమ్ కో ఫ్లాప్ ఇచ్చిన పా రంజిత్ ప్రస్తుతం ఆర్య (వరుడు విలన్) తో వెట్టవుమమ్ చేస్తున్నారు. ఒక యాక్షన్ ఎపిసోడ్ తీస్తున్న సమయంలో స్టంట్ మాస్టర్ ఎస్ఎం రాజు అలియాస్ మోహన్ రాజ్ చనిపోవడం కోలీవుడ్ లో సంచలనం రేపింది. ఇప్పుడా వీడియోనే సోషల్ మీడియాలో వైరలవుతోంది. ఎత్తయిన ర్యాంపు నుంచి కారుని దూకించే క్రమంలో పట్టు తప్పిపోవడంతో అది బోల్తా పడి రాజు అక్కడిక్కడే చనిపోయారు. నిర్మాణ సంస్థ, దర్శకుడి వైపు నుంచి తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఆల్ ఇండియన్ సినీ వర్కర్స్ అసోసియేషన్ బహిరంగ ప్రకటన చేసింది. పా రంజిత్ తో పాటు ప్రొడక్షన్ టీమ్ లో ఉన్న రాజ్ కమల్, వినోత్, ప్రభాకరన్ అనే మరో ముగ్గురి మీద తమిళనాడు కెలయూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు నమోదయ్యింది. తక్షణం కోటి రూపాయలు అతని కుటుంబానికి నష్ట పరిహారంగా చెల్లించాలని స్టంట్ మాస్టర్ల సంఘం డిమాండ్ చేస్తోంది. ఇలా జరగడం మొదటిసారి కాదు. గతంలో కన్నడ సినిమా మాస్తి గుడి షూటింగ్ చేస్తుండగా హెలికాప్టర్ నుంచి జారిపడి ఇద్దరు ఫైట్ మాస్టర్లు చనిపోవడం కలకలం రేపింది. భారతీయుడు 2 సెట్లో క్రేన్ పడిపోయి ప్రాణాలు కోల్పోయిన వాళ్ళను అంత సులభంగా మర్చిపోలేం. ఇప్పుడు వెట్టవుమ్ లో ఇది రిపీట్ అయ్యింది. స్టంట్లు చేసేవాళ్లు ఎంత అనుభవజ్ఞులైనా చాలా జాగ్రత్తగా ఉండాలి. వీడియోలో గమనిస్తే రాజు బృందానికి సరైన రీతిలో రక్షణ ఏర్పాట్లు చేయలేనట్టుగా కనిపిస్తోంది కేసులు, పరిహారాలు సంగతి పక్కన పెడితే ఒక విలువైన ప్రాణం పోయింది. ఆ కుటుంబానికి తీరని నష్టం మిగిలింది.

# రిఫ్రెషింగ్ లుక్‌లో రామ్



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని తన అప్ కమింగ్ మూవీ 'ఆంధ్ర కింగ్ తాలూకా'లో రిఫ్రెషింగ్ అవతార్ లో కనిపించనున్నారు. ఇందులో రామ్ ఓ సినీ స్టార్ ఫ్యాన్ గా కనిపిస్తాడు. మహేష్ బాబు పి డైరెక్షన్ లో ప్రతిష్టాత్మక మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ ఈ సినిమాని నిర్మిస్తున్నారు. ప్రొడక్షన్ చివరి దశలో ఉంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో కీలకమైన నెల రోజుల షెడ్యూల్ జరుగుతోంది.ఆంధ్ర కింగ్ తాలూకాలో మ్యూజిక్ దే కీ రోల్. మ్యూజిక్ డైరెక్టర్స్ వివేక్ - మెర్విన్ సౌండ్‌ట్రాక్ మ్యూజిక్ తో లవర్స్ ని అలరించనున్నారు. ఈ ఆల్బమ్ నుంచి ఫస్ట్ సింగిల్ జూలై 18న విడుదల అవుతుంది.

ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా నటిస్తుండగా, కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర కీలక పాత్ర పోషిస్తున్నారు. సిద్ధార్థ నుని సినిమాటోగ్రఫీ, శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్, అవినాష్ కొల్లా పొడక్షన్ డిజైనర్ గా పని చేస్తున్నారు. షూటింగ్ లాస్ట్ షెడ్యూల్ కు చేరుకోవడంతో పాటు మ్యూజిక్ ప్రమోషన్‌లు ప్రారంభం కానుండటంతో.. మేకర్స్ సినిమాకి వున్న సెలబ్రేషన్ మూడ్‌కి తగ్గట్టు ఫుల్ జోష్ ప్రమోషనల్ క్యాంపెయిన్‌కి రెడీ అవుతున్నారు.

# కోట పాత్రలన్నీ ఒకెత్తు.. అదొక్కటి మరో ఎత్తు



పుట్టిన ప్రతి ఒక్కరూ ఏదో ఒక రోజు చనిపోవాల్సిందే. కానీ అసాధారణ ప్రతిభా పాటవాలు ప్రదర్శించిన వ్యక్తులు చనిపోయాక కూడా ప్రజల జ్ఞాపకాల్లో బతికే ఉంటారు. సినీ రంగంలో అలాంటి బలమైన ముద్ర వేసిన నటుల్లో కోట శ్రీనివాసరావు ఒకరు. కోట బిజీ ఆర్టిస్టుగా ఉన్నపుడు తెలుగు సినిమా పరిధి చిన్నది కావడం వల్ల ఆయనకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కి ఉండకపోవచ్చు. ఆయనకు ఆస్కార్ అవార్డు రాకపోయి ఉండొచ్చు. కానీ ప్రపంచ సినీ చరిత్రలోనే అత్యంత గొప్ప నటుల్లో ఆయనొకడు అంటే అతిశయోక్తి కాదు. అందుకు ఉదాహరణగా నిలిచే పాత్రలో ఆయన కెరీర్లో కోకొల్లలు. ఒక సినిమాలో కర్కోటకుడైన విలన్ పాత్రతో మెప్పించి.. అదే సమయంలో రిలీజైన మరో చిత్రంతో కడుపుబ్బ నవ్వించడం.. మరో చిత్రంతో కన్నీళ్లు పెట్టించడం కోటకే చెల్లు. కోట కెరీర్లో ఏది బెస్ట్ రోల్.. ఏ రసాన్ని ఆయన బాగా వండించారు అని చెప్పాలంటే చాలా కష్టం. నటనలో నవ రసాలుంటే.. ప్రతి రసాన్ని పండించి మెప్పించిన అరుదైన నటుల్లో ఒకరిగా ఆయన్ని చెప్పొచ్చు. ఐతే 'ది బెస్ట్' అంటూ ఒక పాత్రను ఎంచి చెప్పడం కష్టమే కానీ.. ఆయన కెరీర్లో చాలా ప్రత్యేకంగా చెప్పుకోదగ్గ క్యారెక్టర్‌గా 'గణేష్' చిత్రంలో చేసిన హెల్త్ మినిస్టర్ పాత్రను చెప్పొచ్చు. కోట బేసిగ్గా ఆంధ్రా ప్రాంతానికి చెందిన వ్యక్తి. కానీ ఇందులో తెలంగాణ యాసతో సాగే పాత్రను పోషించిన విధానానికి ఇక్కడి వాళ్లు కూడా ఫిదా అయిపోయారు. ఆహార్యం, భాష, యాస, స్క్రీన్ ప్రెజెన్స్, నటన.. ఇలా ప్రతి విషయంలోనూ నూటికి నూరు మార్కులు పడతాయి ఈ పాత్ర విషయంలో.

# ప్రియదర్శి 'ప్రేమంటే' లవ్లీ లుక్



కోర్ట్ సినిమా సక్సెస్ తర్వాత హీరో ప్రియదర్శి ఒక రొమాంటిక్ కామెడీ మూవీలో నటిస్తున్నారు. రానా దగ్గుబాటి, పుస్కూర్ రామ్ మోహన్ రావు, జాన్వి నారంగ్ వంటి పవర్‌హౌస్ టీంతో కలిసి ఈ మూవీ చేస్తున్నారు. ఈ సినిమాలో ఆనంది హీరోయిన్. ఇందులో ప్రముఖ యాంకర్-నటి సుమ కనకాల కీలక పాత్ర పోషిస్తున్నారు. నవనీత్ శ్రీరామ్ డైరెక్టర్ గా అరంగేట్రం చేయడంతో పాటు జాన్వి నారంగ్ ఈ మూవీతో చిత్ర నిర్మాణంలోకి అడుగుపెడుతున్నారు. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ %యాూా% బ్యానర్‌పై నారాయణ్ దాస్ నారంగ్ ఆశీస్సులతో నిర్మిస్తున్న ఈ మూవీ టైటిల్ 'ప్రేమంటే'. "థ్రిల్-యు ప్రాప్తిరస్తు!" అనేది ట్యాగ్‌లైన్. యువ సామ్రాట్ నాగ చైతన్య ఫస్ట్-లుక్ పోస్టర్ లాంచ్ చేశారు. లీడ్ పెయిర్ రొమాంటిక్ కెమిస్ట్రీని ప్రజెంట్ చేస్తున్న ఈ పోస్టర్ లవ్లీగా వుంది. ఈ మూవీకి టాప్ టెక్నికల్ టీం వర్క్ చేస్తోంది. 'గామి' చిత్రానికి గద్దర్ అవార్డు అందుకున్న విశ్వనాథ్ రెడ్డి సినిమాటోగ్రఫీని అందిస్తుండగా, బ్లాక్ బస్టర్ 'డ్రాగన్' కు చార్ట్ బస్టర్ మ్యూజిక్ అందించిన లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ప్రేమంటే షూటింగ్ 65% పూర్తయింది.

## 'హరి హర వీరమల్లు'కి

# U/A సర్టిఫికెట్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన పిరియాడిక్ యాక్షన్ ఫిలిం హరిహర వీరమల్లు. ఈ సినిమా జూలై 24వ తేదీన విడుదల కాబోతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా సెన్సార్ కంప్లీట్ చేసుకుంది. సెన్సార్ నుంచి U/A సర్టిఫికేట్ ను పొందింది. సినిమాకి ప్రధాన బలంగా నిలిచిన కథనాన్ని, భారీ విజువల్స్ చూసి సెన్సార్ బోర్డు సభ్యులు ప్రశంసించినట్టు తెలుస్తోంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో ఈ సినిమా థియేట్రికల్ బిజినెస్ భారీగా జరుగుతోందట. ట్రేడ్ సర్కిల్స్ అంచనా ప్రకారం ఏపీ-తెలంగాణ కలిపి 140 కోట్ల పైగా బిజినెస్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు.

ఈ సినిమాలో చారిత్రక యోధుడు వీరమల్లు పాత్రలో పవన్ కళ్యాణ్ కనిపించనున్నారు. విలన్ గా బాబీ డియోల్, హీరోయిన్లుగా నిధి అగర్వాల్, నర్గీస్ ఫక్రీ, నోరా ఫతేహి నటించారు. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఈ మధ్య రిలీజైన ట్రైలర్ సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది.

## బోయినిపల్లి మోడల్ స్కూల్ సందర్శన
## సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన

**- బోయినిపల్లి మండల వైద్యాధికారి : కార్తీక్**



**బోయినిపల్లి, (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌ను మంగళవారం మండల వైద్యాధికారి డాక్టర్ కార్తీక్,సూపర్వైజర్ శశికుమార్‌తో పాటు ఆరోగ్య సిబ్బంది ఉషాదేవి,అశోక్, రాజ్‌కుమార్ క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు హ్యాండ్ వాషింగ్ పద్ధతి, మలేరియా,డెంగ్యూ, చికెన్‌గున్యా వంటి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఆరోగ్య సమస్యలు ఎదురైతే స్థానిక ఆరోగ్య కార్యకర్తలకు, ల్ఆశా కార్యకర్తలకు సమాచారం ఇవ్వాలని సూచించారు. స్కూల్, హాస్టల్, కిచెన్ పరిసరాలను పరిశీలించిన వైద్యాధికారి,పరిశుభ్రతను పాటించాలని,నీరు నిలిచేలా ఉండకూడదని,అబేట్ స్ప్రే వినియోగించాలని శానిటేషన్ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కెరఘునాథ్, హాస్టల్ వార్డెన్ విజయలక్ష్మి,ఆరోగ్య కార్యకర్త తిరుమల,తదితరులు పాల్గొన్నారు.

## ఆడికృతిక ఉత్సవాలకు ఏర్పాట్లు ముమ్మరం

శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధ ఆలయంగా బాబు అగ్రహారంలోని విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామి ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లను అధికారులు ఏర్పాటు ముమ్మరం చేశారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రధాన ఉత్సవాలైన ఈనెల 16వ తేదీ నుంచి ప్రారంభమైన విషయం విధితమే ఈ నేపథ్యంలో ప్రధాన ఉత్సవాలైన ఈనెల 19 న శనివారం, భరణి 20 న ఆదివారం ఆడికృత్తిక 21 న సోమవారం తెప్పోత్సవం 22 న మంగళవారం కళ్యాణోత్సవం కార్యక్రమాలు ఉంటాయని ఆలయ ఈవో బాపిరెడ్డి తెలిపారు. స్వామివారిని దర్శించుకునేందుకు ఆర్టీసీ బస్టాండు వెళ్లే మార్గంలోని పూల దుకాణాల సమీపంలో ఉన్న మెట్ల మార్గం ద్వారా వెళ్లాల్సి ఉండగా బాబు అగ్రహారం వద్ద ఉన్న మెట్ల వద్ద నుంచి దర్శనం చేసుకున్న భక్తులు వచ్చేందుకు సిద్ధం చేస్తున్నారు. స్వామి వారి తేప్పోత్సవానికి కోనేరులో నీరు అడుగంటి పోవడంతో ట్యాంకర్ల ద్వారా నీటిని నింపుతున్నారు. ఇక కోనేరులో తలనీలాలు



సమర్పించేందుకు ప్రత్యేకంగా చలువ పందిళ్ళు వేస్తున్నారు. ప్రత్యేక స్నానపు గదులు ఏర్పాటు చేస్తున్నారని ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారన్నారు. ఇఓ బాపిరెడ్డి ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఆలయంలో ఉత్సవాలు : ఆడికృత్తిక సందర్భంగా ఆలయంలో వెలసిన చెంగల్వ రాయ



స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి అంకురార్పణ గావించిన ఉత్సవాల్ని బుధవారం ధ్వజారోహణం జరిపారు.

## నూతన సభ్యత్వాల సమస్య పరిష్కరించాలని వినతి



మంథని( ప్రశ్న న్యూస్ ) మత్స్యశాఖ సొసైటీ కి సంబంధించి నూతన సభ్యత్వాల సమస్యల పైన మత్స్యశాఖ కమిషనర్ నిఖిల కు మత్స్యశాఖ పెద్దపెల్లి జిల్లా డైరెక్టర్ పోతరవేణి క్రాంతి కుమార్ వినతిపత్రం సమర్పించారు. మంగళవారం హైదరాబాద్ ఫిషరీస్ కార్యాలయంలో మత్స్య శాఖ కమిషనర్ నిఖిలను పెద్దపెల్లి జిల్లా డైరెక్టర్ పోతారవేణి క్రాంతి కుమార్ కలిసి సమస్యల పైన వినతిపత్రం సమర్పించారు. పెండింగ్ లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు. మత్స్య కార్మికుల సమస్యలు పరిష్కరించి అండగా ఉండాలని ఆయన తెలిపారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలి

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

**10వ తరగతి పిల్లలకు సైకిల్ పంపిణీ**

సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) విద్యార్థులు ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. సిరిసిల్ల పట్టణంలో జూనియర్ కళాశాల మైదానంలో 10వ తరగతి పిల్లలకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ఎస్పీ మహేష్ బి గీతే, ఎమ్మెల్సీ అంజి రెడ్డిలతో కలిసి సైకిళ్ళు పంపిణీ చేశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ విద్యా, వైద్యం రూపంలో రాజకీయాల కతీతంగా ప్రతి ఒక్కరికి సహాయం అందించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు మోడీ గిఫ్ట్ పేరిట 10వ తరగతి చదివే బాల బాలికలకు ఉచితంగా సైకిల్ అందిస్తున్నామని అన్నారు.విద్యార్థులకు మొదటి ఆస్తి సైకిల్ అందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను ప్రోత్సహించాలని సైకిల్స్ అందించామని అన్నారు. నాణ్యమైన సైకిల్ అందిస్తున్నామని, వీటిని వినియోగించి విద్యార్థులు సకాలంలో తరగతి గదులకు హాజరు కావాలని తెలిపారు. రాబోయే సంవత్సరాలలో కూడా 10వ తరగతి చదివే విద్యార్థులకు మోడీ గిఫ్ట్ కింద సైకిల్స్ అందిస్తామని అన్నారు. ఎల్.కే.జి నుంచి 6వ తరగతి చదివే విద్యార్థులకు మోడి కిట్స్ పేరిట బ్యాగ్, నోట్ బుక్స్, ఇతర సామాగ్రి అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, పెద్ద పెద్ద కంపెనీలు వివిధ పనులపై వచ్చినప్పుడు వారితో చర్చించి సీ.ఎస్.ఆర్. నిధుల ద్వారా ఈ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు.చిన్నతనంలో గంటకు 15 పైసలు, 40 పైసలు కిరాయి తెచ్చుకొని సైకిల్ నడిపేవారిమని కేంద్రమంత్రి గుర్తు చేసుకున్నారు. సైకిల్స్ వినియోగించుకొని విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలని అన్నారు. చిన్నతనం నుంచి అనేక ఇబ్బందులు గురైనప్పటికీ బాబా సాహెబ్ అంబేద్కర్ బాగా చదువుకొని దేశానికి రాజ్యాంగం రచ్చించే స్థాయికి ఎదగారని అన్నారు. సిరిసిల్ల జిల్లా కలెక్టర్ నిబద్ధతతో పని చేస్తున్నారని అన్నారు. యూ.పి. రాష్ట్రానికి చెందిన కలెక్టర్, మహా రాష్ట్ర కు చెందిన ఎస్పీ క్రమశిక్షణ, పట్టుదల, ప్రణాళికతో కృషి చేయడం వల్ల గొప్ప స్థాయికి ఎదిగామని అన్నారు. విద్యార్థులు ఉదయం సమయంలో చదువుకోవాలని, మన తల్లిదండ్రుల కష్టాన్ని మనం ఎప్పుడూ గుర్తుంచుకోవాలని కేంద్ర మంత్రి తెలిపారు. విద్యార్థులు పట్టదలతో పని చేస్తుందని, 2014 కంటే ముందు విద్య కోసం 68 వేలకోట్లు కేటాయిస్తే, మోడీ ప్రభుత్వం ప్రస్తుతం 1,25,000 కోట్లు ఖర్చు చేస్తుందని, ఏకలవ్య పాఠశాలలు నవోదయ పాఠశాలలు సైనిక్ స్కూల్స్ క్రమశిక్షణకు



మారుపేరుగా పని చేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని అన్నారు. రోడ్డుపై సైకిల్ నడిపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, 20 రోజుల తర్వాత సర్వీసింగ్ చేసుకోవాలని తెలిపారు. అనంతరం కాలేజీ గ్రౌండ్ నుండి బతుకమ్మ ఘాట్ వరకు విద్యార్థులతో సైకిల్ ర్యాలీ ని జెండా ఊపి ప్రారంబించి కొంత దూరం సైకిల్ సవారీ చేశారు.

ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, ఇన్చార్జి డిఈఓ వినోద్ కుమార్, స్థానిక నాయకులు, విద్యార్థులు, ప్రజలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రామంతపూర్ భగయత్ కాలనీల అభివృద్ధికి కృషి చేస్తా: బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్ ( ప్రశ్న న్యూస్) రామంతాపూర్ భగాయత్ వెంకట సాయి నగర్ కాలనీ సర్వే నెంబర్ 40 ,40/ఎ బీరప్ప దేవాలయం వెనకాల లైన్ లో సాంక్షన్ అయి ప్రారంభోత్సవం జరగాల్సినటువంటి బ్రిడ్జ్ స్థలాన్ని కాలనీ వాసులతో కలిసి పరిశీలించిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ బాక్స్ కల్వర్టు పనులను వచ్చే వారంలో ప్రారంభిస్తానని వాటితో పాటు కాలనీలో డ్రైనేజీ లైన్లు సీసీ రోడ్లు సాంక్షన్ చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గంధం నాగేశ్వరరావు, సర్వే సత్తయ్య యాదవ్, రమేష్ గౌడ్ , సీనియర్ పాత్రికేయులు ఎ .విజయేందర్ రెడ్డి, శంకర్, రమేష్ యాదవ్, హుస్సేన్, శివ యాదవ్, ఐలేష్ యాదవ్, గోపాల్,అశోక్, గోవింద్, శీను, పరశురాం, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

## "303"కోట్లతోనే బోర్డు అభివృద్ధి:ఈటెల రాజేందర్

**బోర్డు మీటింగ్లో ప్రజల పక్షాన**

**ఈటెల.భానుక నర్మదా**

**రాబోయే రెండేళ్లల్లో బోర్డు ప్రాంతాన్ని మోడల్ కంటోన్మెంట్ గా తీర్చిదిద్దాలని ఈటెల**

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న ప్రాంతాన్ని అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ఓ ప్రణాళికతో ముందుకు పోతున్నామని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ పేర్కొన్నారు.బోర్డు పరిధిలో ఉన్న రెండు చెరువులు మురికి కూపంగా మారాయి. ఈ నేపథ్యంలో రామన్న కుంట "ఏ"క్లాస్సేషన్లో పరిధిలో ఉండడం,మరోకటి రాష్ట్ర ప్రభుత్వానికి చెందింది,ఈ రెండు చెరువులు సుందరీకరంగా,అహ్లాదకరమైనవాతవరణం ఉండాలంటే చెరువు చుట్టూ పచ్చని చెట్లు,వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని ఈటెల అధికారులకు సూచించారు.అదిగాక జిహెచ్ఎంసి తరహాలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న ఎనిమిది వార్డుల్లో ప్రతి వార్డులో నాలుగు ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేయాలని, ప్రజలు వ్యాయామం చేయడానికి పరికరాలను ఎక్కువగా ఉంచాలని, సౌకర్యాలు ఏమాత్రం తగ్గకుండా చూసుకోవాలి.లేక పోతే ఏడాదిలోనే అన్ని తుప్పు పట్టిపోతాయి.ప్రస్తుత సమాజంలో క్రీడా మైదానాలు అందుబాటులో లేకపోవడంతో పార్కుల్లోనే ఓపెన్ జిమ్ ద్వారా ప్రజలకి సేవలందించాలి.మరో విషయం ఏమిటంటే ఎలివేటెడ్ కారిడార్ల ప్రాజెక్టు ద్వారా రాజీవ్ రహదారి పై ఉన్న రోడ్డుకు ఇరువైపులా "బీ 3"క్యాటగిరి స్థలాల్లో గత వందపై సంవత్సరాల నుంచి ఉంటున్న ప్రజలకు నష్టపరిహారం ఇవ్వకుండా ఎంఓడి ఖాతాలో జమ చేయడం సరైన విధానం కాదన్నారు.అవసరమైతే రేపు జరగబోయే పార్లమెంటు సమావేశాల్లో ఈ అంశంపై చర్చిస్తామన్నారు.ఈ ప్రాజెక్టు ద్వారా రాజీవ్ రహదారి పై సుమారు 77 కుటుంబాలురోడ్డున్న పడుతున్నట్లు ఆయన తెలిపారు.అలాగే వీటిపై పూర్తి నివేదిక ఇస్తే కేంద్రంతో చర్చిస్తానని బోర్డు అధికారులకు తెలిపారు. అవార్డు పై సిఇవో: "24-25 సంవత్సరానికి చెందిన"స్వచ్ఛ భారత్ "అవార్డు సికింద్రాబాద్ కంటోన్మెంట్ పేరు కేంద్రం ప్రకటించడం,ఈ అవార్డు రావడానికి గల కారణం బోర్డు పరిధిలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగిదని సిఇవో మధుకర్ నాయక్ వెల్లడించారు.మరో విషయం ఏమిటంటే ఈ అవార్డు రావడానికి కారణం నాణానికి ఒక వైపు సిబ్బంది రెండో వైపు స్థానిక ప్రజల పాత్ర మరువలేనిది.అలాగే ప్రజలను చైతన్య పరుస్తున్న మీడియా పాత్ర కూడా కీలకమైనది.పలు అంశాలపై బోర్డు సమావేశంలో ఎంపీ, సిఇవో, బ్రిగేడియర్, నామినేటెడ్ సభ్యులు కలిసి చర్చించారు.ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా నిర్ణయాలు తీసుకోవాలని ఎంపీ ఈటెల రాజేందర్ సమావేశంలో పేర్కొన్నారు. బోర్డు నామినేటెడ్ సభ్యులు భానుక నర్మదా సమావేశంలో మాట్లాడుతూ ఆరోవార్డులో ఉన్న మర్రి రాంరెడ్డి నగర్ వాసులు ప్రతి వర్షాకాలంలో ముంపుకు గురౌతున్నారు. అందుకని విడుదల అయిన "303"కోట్లరూపాయల్లో ఓల్డ్



బోయిన్ పల్లి నుంచి వచ్చే వర్షపు నీరుకు అడ్డు కట్ట వేయాలంటే అక్కడ కూడా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేయాలని నర్మదా బోర్డు సమావేశంలో అధికారులను కోరారు.అలాగే రెండు, మూడు వార్డులను అనుసంధానం చేయడానికి వంతెన నిర్మించాలని,స్థానిక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆ పనిని కూడా ఈ "303"కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బోర్డు అధ్యక్షుడు, బ్రిగేడియర్ సంజీవ్, సిఇవో మధుకర్ నాయక్, జాయింట్ సిఇవో పల్లవి, సివిల్ మెంబర్ భానుక నర్మదా, కంటోన్మెంట్ చీఫ్ ఇంజనీర్ ఉమాశంకర్, వాటర్ డిపార్ట్మెంట్ సూపరింటెండెంట్ రాజ్ కుమార్, ఉమానంద్, శ్రీనివాస్,బోర్డు కార్యనిర్వహణాధికారి హాని, భాజపా సీనియర్ నేత, కంటోన్మెంట్ నియోజకవర్గం ఇన్చార్జ్ డాక్టర్ వంశా తిలక్, బి.ఎన్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

**చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్**

**రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం పై అదనపు కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిసిఎల్ఏ**




సిరిసిల్ల( ప్రశ్న న్యూస్) భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్ తెలిపారు. సిసిఏల్ఏ లోకేష్ కుమార్ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం పై అదనపు కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమావేశంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో భూ సమస్యల పరిష్కారానికి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వేగంగా పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఫైల్ ప్రాసెస్ మొత్తం ఆన్లైన్ పద్ధతి లో ప్రొసీజర్ ప్రకారం మాత్రమే నిర్వహించాలని, త్వోరలో దరఖాస్తు పెండింగ్ ఎక్కడ ఉన్నది చెక్ చేసుకునే అవకాశం ప్రజలకు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. హై కోర్టు నుంచి వచ్చే తీర్పు మేరకు సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాల్సి ఉంటుందని, ప్రస్తుతం వాటిని మినహాయించి మిగిలిన దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారీ వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ డి సెక్షన్ సూపర్డెంట్ రామచంద్రం, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గోన్నారు.

## ప్రజల అభివృద్ధి కోసమే సీఎం చంద్రబాబు నాయుడు



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) సీఎం చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి. విజయ్ కుమార్. శ్రీకాళహస్తి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని టిడిపి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 30వ వార్డ్ నందు పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ప్రజలందరూ ఏ సమస్యలున్న మా దృష్టికి తీసుకొస్తే మేము ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు అప్పుల ఊబిలో కూరుకు పోయిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టి అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కంటా రమేష్, వార్డ్ ఇంచార్జ్ దేవి మోహన్,పోలూరు శ్రీనివాసులు రెడ్డి,కాసరం రమేష్,సిద్దులయ్య, దొరబాబు,భాస్కర్ గౌడ్, ఆర్ముగం,రాకేష్,టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## "బిసిలకు న్యాయం చేయాలి : ముద్దం



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు అన్యాయం జరిగిందని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద బిసిలకు మద్దతుగా ధర్నా చేసిన బిఆర్ఎస్ పార్టీ.ముఖ్య నేతలు మాట్లాడుతూ బిసిలకు 42% ఇవ్వాలని పార్లమెంట్లో బిల్లు పెట్టాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నారు.భారీగా తరలివచ్చిన భారసా శ్రేణులు.బిసి ఐక్యత వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలతో హోరెత్తించారు. ఇంద్ర పార్క్ వద్దా ధర్నా చౌక్ మరోసారి దద్దరిల్లింది.

కూకట్పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్ పల్లి నుంచి బిఆర్ఎస్ నాయకులు బీసీలకు మద్దతుతెలుపుతూ రేపటి సంస్థాగత ఎన్నికల్లో బిసిలకు అన్యాయం చేయొద్దని, 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలతో ధర్నా చౌక్ వద్ద నిరసనలు వెల్లువెత్తాయి.ఈ కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, డివిజన్ జనరల్ సెక్రెటరీ హరినాథ్, బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ మాజీ సభ్యులు మర్రి బాలరాజ్ , బోయిన్ పల్లి రిటైల్ మార్కెట్ చైర్మన్ మక్కల సత్యనారాయణ ,శ్రీశైలం చారి ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్రి యాదగిరి, పిట్ల రాజు ముదిరాజ్, బిసి సెల్ అధ్యక్షుడు మట్టి శ్రీనివాస్, కుమ్మరి బాలరాజ్, రాజు గౌడ్ ,నాగేష్ ,ప్రవీణ్, మోహన్ ముదిరాజ తదితరులు పాల్గొన్నారు.

# పోచారం మున్సిపాలిటీ అక్రమ నిర్మాణాలతో
# ప్రభుత్వానికి భారీ నష్టం

- పోచారం మున్సిపాలిటీ అధికారుల సహకారంతో అక్రమ నిర్మాణాలు పూర్తి
- అక్రమ నిర్మాణదారులకు త్వరగా పూర్తిచేసుకుని రంగులు వేయాలని సలహాలు ఇస్తున్న అధికారులు
- రంగులు వేస్తే అక్రమ నిర్మాణాలు సక్రమమైపోతాయా.?
- టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వారానికి రెండు రోజులు రావడంతో యదేచ్చగా అక్రమ నిర్మాణదారులకు సహకరిస్తున్న వైనం
- ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న పోచారం మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారులు










ఘట్కేసర్( ప్రశ్న న్యూస్) పోచారం మున్సిపాలిటీలో పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే అధికారులు చర్యలు తీసుకోకపోవడానికి గల కారణాలేంటో తెలియాల్సి ఉందని స్థానికులు ఆరోపించారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని యమ్నంపేట వద్ద ప్రభుత్వానికి కట్టవలసిన పైసలు కట్టకుండా అనుమతులు రెండు అంతస్తులకు తీసుకొని మిగిలిన నాలుగు అంతస్తులకు అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు జోరుగా సాగిస్తుంటే స్థానికంగా ఉన్నటువంటి అధికారులు మాత్రం నిమ్మకు నేరేకినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు తెలిపారు. అక్రమ నిర్మాణదారులకు అధికారులు సహకరిస్తున్నారని చెప్పడానికి అక్రమ బహుళ అంతస్తుల లోపట పనులు పూర్తికాకుండా బయటి వైపు పూర్తిచేసుకుని పెయింట్ వేసుకున్నట్లయితే వాటి జోలికి మేము రాము అని చెబుతున్నారని స్థానికులు తెలిపారు. అక్రమ నిర్మాణదారులకు టౌన్ ప్లానింగ్ అధికారులు త్వరగా పూర్తి చేసుకొని పెయింట్ లాంటివి వేసుకున్నట్లయితే టౌన్ ప్లానింగ్ అధికారులు సూచనలు సలహాలు ఇస్తూ నిర్మాణాన్ని బయటి వైపు పూర్తి చేయాలని తెలుపుతున్నారని స్థానికులు ఆరోపించారు. పోచారం మున్సిపాలిటీ అధికారులు పెద్ద మొత్తంలో డబ్బులు దండుకుంటూ వాళ్ళ వ్యవహారం మూడు పువ్వులు ఆరుకాయలుగా కనిపిస్తుందని పెద్ద ఎత్తున స్థానికులు అధికారుల తీరు పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు ఎన్ని ఫిర్యాదు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు కమిషనర్ పట్టించుకోకపోవడం వెనుక ఆర్థిక లావాదేవీలే కాలమన్న విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారులు విధుల నిర్వహణలో బాధ్యతారాహిత్యం తీవ్ర స్థాయికి చేరిందని ఈ అవినీతి దంధాని ఉన్నతాధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని దీనిపై పెద్ద ఎత్తున ఆరోపణలు ఉన్న చీమకుట్టినట్టుగా అధికారుల పనితీరులో కనపడడం లేదని స్థానికులు పేర్కొన్నారు. పోచారం మున్సిపాలిటీ కార్యాలయంలో పెద్ద మొత్తంలో అధికారులకు ముడుపులు ముడుతున్నాయని అందుకే అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్కడ వున్నా అక్రమ నిర్మాణాలతో ప్రభుత్వానికి రావాల్సిన లక్షలాది రూపాయలు అధికారుల జేబులోకి వెళుతుందని అందుకే అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని అక్రమ నిర్మాణ దారులకు సహకరిస్తూ వాళ్లకు సూచనలు సలహాలు ఇస్తూ యదేచ్చగా అక్రమ నిర్మాణాలు చేసుకోమని చెబుతున్నారని స్థానిక నాయకులు ప్రజలు తెలిపారు. అధికారుల





పనితీరులో అవినీతి భారీగా తోడుగావడంతో ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని అధికారులు గండి కొడుతూ తమ జేబులు నింపుకుంటున్నారని డబ్బులు ఇస్తేనే కానీ పనులు చేస్తున్నారని ఎల్ఆర్ఎస్ డబ్బులు మొత్తం కట్టిన ఎల్ఆర్ఎస్ అనుమతుల కాపీలు ఇవ్వడంలో జాప్యం జరుగుతుందని డబ్బులు ఇస్తేనే కానీ పనులు జరుగుతున్నాయని లేకుంటే కాలయాపన చేస్తూ రోజులు గడుపుతున్నారని, ఫిర్యాదుదారులు రోజుల తరబడి ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని అయినా కావలసిన పని జరగడం లేదని తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామని దరఖాస్తుదారులు మండిపడుతున్నారు.

## దుర్వాసన నుండి రక్షించండి సారూ..



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మేడ్చల్ పట్టణం ఇండియన్ పెట్రోల్ బంక్ పక్కన సైబెరేజ్ స్కూల్ వెళ్లే రోడ్డు, ఎన్ హెచ్ 44 రహదారి పక్కన డ్రైనేజ్ నీరు పొంగిపొర్లుతుండడంతో దుర్వాసన వెదజల్లుతుంది. ఓపెన్ డ్రైనేజీ ఉండడం మురికి నీరు అంతా రోడ్డుమీకి రావడంతో అటు ప్రయాణికులు, ఇటు స్థానికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సమీపంలో పాఠశాల ఉండడం వల్ల డ్రైనేజీ నీటితో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పాఠశాల వదిలిన తర్వాత విద్యార్థులు ఈ మార్గంలో వెళ్లాలంటే నానా అవస్థలు పడుతున్నారు. మురికినీరు రోడ్డుపై పారుతుండడంతో విద్యార్థులు మురికి నీటిని దాటి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. దీనికి తోడు ఎన్ హెచ్ 44 హైవేపై వెళ్లే వాహనదారులు దుర్వాసనతో ముక్కు మూసుకొని పోవాల్సిన దుస్థితి నెలకొంది. అసలే వర్షాకాలం.. మురికి నీరు నిలిచి ఉండడం వల్ల దోమలు వ్యాప్తి చెంది డెంగ్యూ వంటి రోగాలు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. కమిషనర్ సార్.. ఓపెన్ డ్రైనేజీ నుండి మురికి నీరు బయటకు రాకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

## రెండ్రోజుల పాటు వర్షాలు

### - పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో రెండు రోజుల పాటు వానలు పడనున్నాయి. తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయి. వాతావరణ శాఖ అధికారులు ఈ విషయాన్ని వెల్లడించారు. రెయిన్ ఎఫెక్ట్ ఎక్కువగా ఉండే జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. నిజామాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, కుమ్రంభీం ఆసిఫాబాద్, జగిత్యాల, నిజామాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, మహబూబ్ నగర్ జిల్లాల్లో ఈదురుగాలులు, ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురవనున్నాయి. అలాగే, భూపాలపల్లి, ములుగు, నాగర్ కర్నూల్ తదితర జిల్లాల్లోనూ వానలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలు కూడా వీచే అవకాశముందని వెల్లడించింది. కొన్ని చోట్ల కుంభవృష్టి కురిసే ఛాన్స్ ఉందని.. అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

# అక్రమ నిర్మాణాల అడ్డాగా మల్కాజిగిరి సర్కిల్

- అనుమతులు నిల్...నిర్మాణాలు ఫుల్
- పాత భవనాలపై ఆగని అక్రమ అంతస్తుల నిర్మాణాలు
- ఫిర్యాదులు చేసిన అధికారుల మౌనంపై ప్రజల ఆగ్రహం



మల్కాజిగిరి(ప్రశ్న న్యూస్) అనుమతులకు అందని కట్టడాలు, పాత భవనాలపై కొత్త అంతస్తులు, రైల్వే భద్రతను బేఖాతరు చేస్తూ ట్రాక్‌లకు సమీపంలో చేపడుతున్న నిర్మాణాలు మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని పలు కాలనీల్లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్న అధికారులు పట్టించుకొవటం లేదని పలువురు విమర్శిస్తున్నారు. మల్కాజిగిరి, నేరేడ్‌మెట్, కాప్రా, మౌలాలీ, వినాయక్ నగర్, ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్, ప్రేమ్ విజయనగర్ కాలనీ ల పరిధిలో ప్రభుత్వ నియమ నిబంధనలకు పాతరేస్తూ, ఎలాంటి ప్లాన్ అనుమతులు లేకుండానే బహుళ అంతస్తుల భవనాలు, వాణిజ్య సముదాయాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. మున్సిపల్ సిబ్బంది కనుసన్నల్లోనే ఈ అక్రమాలకు అడ్డంకులు లేకుండా పోతున్నాయని స్థానికులు ఆరొపిస్తున్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డిప్యూటీ కమిషనర్ కు పెద్ద సవాలుగా మారిందిద

. యాప్రాల్ సబ్ స్టేషన్ సమీపంలో పాత భవనాలపై అదనపు అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారనే ఫిర్యాదులతో అధికారులు నోటీసులు జారీ చేశారు. కాకతీయనగర్ కాలనీలో రైల్వే ట్రాక్ సమీపంలో ఏలాంటి అనుమతులు లేకుండానే బహుళ అంతస్తుల నిర్మాణం చేపెడుతున్నారు. సాయిరాం థియేటర్ ఎదురుగా, ప్రేమ్ విజయనగర్ కాలనీ డిఎం హాస్పిటల్ పక్కన భారీ అక్రమ నిర్మాణాలపై పత్రికలో కథనాలు వచ్చిన అధికారులు లంచాలు తీసుకొని మౌనంగా ఉంటున్నారని ఎన్ని ఫిర్యాదులు చేసిన అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడటం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.




### రైల్వే భద్రతకు ముప్పు: ఎన్ఓసీల్లేని నిర్మాణాలు

కేవలం పట్టణ ప్రణాళికనే కాదు, రైల్వే భద్రతకు కూడా మల్కాజిగిరి సర్కిల్‌లో అక్రమ నిర్మాణాలు ముప్పు తెస్తున్నాయి. రైల్వే ట్రాక్‌లకు అత్యంత సమీపంలో, కనీస దూరం పాటించకుండా, రైల్వే శాఖ నుండి ఎలాంటి నిరాక్షేపణ పత్రం తీసుకోకుండానే కట్టడాలు వెలుస్తున్నాయి. ఇది రైల్వే కార్యకలాపాలకు, ప్రయాణికులకు, సమీప నివాసితుల ప్రాణాలకు పెను ముప్పుగా పరిణమించే అవకాశం ఉంది. రైల్వే అధికారులు, మున్సిపల్ అధికారులు ఈ విషయంలో ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ, చర్యలు



తీసుకోవడంలో జాప్యం చేస్తున్నారని విమర్శలున్నాయి.అధికారుల నిర్లక్ష్యం, అక్రమ నిర్మాణాలను అరికట్టాల్సిన ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది తీరుపై ప్రజలు మండిపడుతున్నారు. ఫిర్యాదులను పట్టించుకోకుండా, అక్రమ నిర్మాణదారులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, నిర్మాణ స్థలాల వద్దకు వెళ్లి వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ, పట్టణ ప్రణాళికను పూర్తిగా దెబ్బతీస్తున్న ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేయడంలో ఉన్నతాధికారులు ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన డీసీ తక్షణమే ఈ అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించి, ఉక్కుపాదం మోపాలని, అక్రమార్కులకు సహకరిస్తున్న అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.



Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588